వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 21 సెప్టెంబర్ 2024

## భక్తుల కొంగుబంగారం సిద్దమ్మ తల్లి

గోపవరం, సెప్టెంబర్ 20 ( ప్రభాతవార్త):



గోపవరం మండలంలోని శ్రీశ్రీశ్రీ సిద్దమ్మ తల్లి ఆలయం భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లు తోంది. ఇక్కడి అమ్మవారిని దర్శిస్తే సకల శుభా లు కలుగుతాయని భక్తుల నమ్మకం. అనేక మంది భక్తులు తమ కోర్కెలు తీరాలని అమ్మవారిని మొ క్కుకుంటూ ప్రతి ఆదివారం అమ్మవారికి బోణం సమర్పించి తమ మొక్కులు తీర్చుకుంటారు. ప్రతి రోజు ఆ దారిలో వెళ్లే ప్రతి వాహనదారుడు సిద్ద మ్మ ఆలయం వద్ద ఆగి అమ్మవారిని దర్శించుకుని వెళితే తాము వెళ్లే పని చక్కగా జరుగుతుందని వారి నమ్మకం. కావున అనేకమంది ఆ దారిలో వెళ్లే వాహనదారులు అమ్మవారికి మొక్కుకుని వెళతా రు. ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ఆలయాన్ని భక్తుల చొరవతో మరింత అభివృద్ధి చేయాలని ఆ లయ నిర్వాహకులు సిద్దేశ్వర ప్రసాద్, సతీమణి రాగసుధ, తమవంతు తోడ్పాటు నందిస్తున్నారు. అలాగే దాతలు ఎవరైనా ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి సహకరిస్తే వారికి అమ్మవారి ఆశీ స్సులు ఉంటాయన్నారు. అలాగే ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 12 వ తేది ఆలయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తారని గత 21 సంవత్సరాలుగా ఈ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

## పుల్లంపేటలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం

పుల్లంపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని పుల్లంపేటలో శుక్రవారం స్థానిక సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీఓ కార్యాలయం దగ్గర అలాగే సచివాలయం కార్యాలయం వద్ద మొక్కలను నాటారు. ఈ సంధర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకునేందుకు చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయని సకాలంలో వర్షాలు కూడ కురుస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆఫీస్ ఏవో హబీబుల్లా ఖాన్, ఇన్చార్జి ఈఓపిఆర్డి పెంచలయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, పుల్లంపేట ఫీల్డ్ అసిస్టెంట్ బొగ్గడి రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంకిత భావంతో కష్టపడితే లక్ష్యసాధన

రాజంపేట అర్బన్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:




యువత లక్ష్యసాధన దిశగా చిత్తశుద్ధితో కష్టపడి పనిచేస్తే ఎంతటి కష్టతరమైన పనికూడ విజయవంతం అవుతుందని రాజంపేట సబ్ కలెక్టర్ నైదియా దేవి అన్నారు. శుక్రవారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకి ముఖ్య అతిధిగా రాజంపేట సబ్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సంధబ్బంగా ఆమె మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గంలో స్కిల్ దెవలప్మెంట్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని, నిరుద్యోగ యువత సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. చదువుతో పాటు ప్రతి ఒక్కరిలో నైపుణ్యాలను పెంపొందించుకో వాలన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోన్ని స్కిల్ హబ్ సెంటర్ను ఏర్పాటు చేశామని, అక్కడ వెల్లి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని యువతకు సూచించారు. యువత లక్ష్యసాధన దిశగా చిత్తశుద్ధితో కష్టపడి పనిచేస్తే ఎంతటి కష్టతరమైన పనికూడ విజయవంతం అవుతుందన్నారు. ఆ దిశగా ఉద్యోగం విశయంలో కూడ యువతీ, యువకులు సీరియస్గా ముందుకు సాగాలన్నారు. జీవితంలో ఏదైనా సాధిం చాలనే కసి, తపన లక్ష్యం ఉండాలని అన్నారు. ఉద్యోగం చిన్నదా, పెద్దదా అనే ఆలోచన కంటే ముందు జీవితంలో స్థిరపడాలనే లక్ష్యం ఉండాలన్నారు. పనిచేసే కంపెనీకి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. కష్టపడితేమంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. సమాజాన్ని తెలుసుకునేందుకు ఒక అడుగు బయటపెట్టి బా హ్య ప్రపంచాన్ని చూస్తే ఎన్నో అవకాశాలు లభిస్తాయన్నారు. నైపుణ్యాలు పెంపొందించుకుంటే మంచి అవకాశాలు లభిస్తాయని సూచించారు. ఈ జాబ్ మేళాకి 367 మంది హాజరవ్వగా 108మంది యువతీ, యువకులు ఉద్యోగాలు సాధించడం జరిగిందన్నారు. సెలెక్ట్ అయిన వారికీ నియామక పత్రాలు అందజేశ వామని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ తెలియజేశారు. ఈ మెగా జాబ్ మేళలో జిల్లా స్కిల్ దెవలప్మెంట్ అధికారి బి.హరికృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్, జెఈఓ దోనప్ప, వేణుమాధవ్, వివిధ కంపెనీల ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### వృత్తి నైపుణ్యంతో జీవనోపాధి

వృత్తి నైపుణ్యంతో జీవనోపాధిని ఏర్పాటు చేసుకోవాలని సబ్ కలెక్టర్ నైదియా వేది సూచించారు. శుక్ర వారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన వృత్తి నైపుణ్యదారులకు అర్హత పత్రాల వితరణ కార్యక్ర మంలో ఆమె మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ కార్యక్ర మం ద్వారా లబ్దిదారులు ప్రయోజనం పొంది జీవితాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కా ర్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.పురుషోత్తమ్ మాట్లాడుతూ లబ్దిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. ఈ సంధర్భంగా ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్కు నియమించిన ఆర్.డి.యస్. డి.ఈ ఆఫీసర్ డా.డి. మహేష్ మట్లాడుతూ ఐదేళ్ల కాలానికి ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం పదమూడు వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించారని అన్నారు. ఇప్పటికే పది లక్షల మంది లబ్దిదారులు నమోదు చేసుకున్నారని పేర్కొన్నారు. లబ్దిదారులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని సూచించారు. అనంతరం లబ్దిదారులకు సబ్ కలెక్టర్ చేతులమీదుగా అర్హత పత్రాలను వితరణ చేయడం జరిగింది. కార్యక్రమంలో సిబ్బంది వెంకటనరసయ్య, రాజమోహన్ రెడ్డి, నాగరాజు, ట్రైనర్ రాధ తదితరులు పాల్గొన్నారు.

## 100రోజుల పాలనలో ప్రధాన హామీలకు అమలు చేసిన కూటమి ప్రభుత్వం

### ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి




ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వంద రోజుల లోపల ప్రధాన హామీలను అమలు చేసి ప్రజల చేత మంచి ప్రభుత్వంగా అనిపించుకుందని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అన్నారు. శుక్రవారం కూటమి ప్రభుత్వం 100రోజుల పాలనలో అమలు చేసిన హామీలు, అభివృద్ధి ప్రజలకు వివ రించే దిశగా ప్రొద్దుటూరు మండలం దొరసానిపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన ప్రజావేదికలో ఆయన పాల్గొ న్నారు. ఈ సంధబ్బంగా ఆయన గ్రామంలో ఆయన ప్రతి ఇంటికి వెల్లి వంద రోజుల కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలకు వివరించారు. అనంతరం జరిగిన ప్రజా వేదిక సభలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ అరాచక పాలనపై విసిగి వేసారిన ప్రజలు మంచి నిర్ణయం తీసుకొని కూటమి ప్రభుత్వానికి అఖండ మెజారిటి అందించారని తెలిపారు. అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయకత్వంలో వంద రోజుల్లోనే ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేసేదిశగా పాలన కొనసాగి స్తున్నారన్నారు. ఇప్పటికే మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టం రద్దు, అన్నా క్యాంటీన్ల ప్రారం భం, 1వ తేదిన పెంచిన 400పింఛన్ ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటవ తేదినే జీతాలు, విజయవాడ వర దలలో విలవిల లాడుతున్నప్పుడు పది రోజుల పాటు సీఎం చంద్రబాబు బస్సులో ఉండి నిద్రహారాలు మాని ప్రజలను కాపాడుకున్నారన్నారు. అలాగే సంక్షోభంలోనూ సంక్షేమం అందించి అభివృద్ధికి రెక్కలు తొడిగి వంద రోజులలోనే ప్రజల చేత ఇది మంచి ప్రభుత్వం అనిపించుకున్నదని అన్నారు. రాబోయే దీ పావళి పండుగకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీకి శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. గత ఎన్నికలలో గ్రామ ప్రజలు అఖండ మెజారిటీని కట్టబెట్టారని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించి వారి రుణం తీర్చుకుంటామని హామీ ఇచ్చారు. వంద రోజులలోనే గ్రామంలోని రోడ్లు వేసేందుకు 35 లక్షల నిధులు మంజూరు చేశామని తెలిపారు. ప్రజలంతా ఓటు వేస్తేనే తనకు ఈ అధికారం వచ్చిందని ప్రజా సమస్యల పరిష్కారంపై బాధ్యతగా మెలుగుతానని ఏ ఒక్కరికి ఎలాంటి సమస్య వచ్చినా కలిసి చెప్పుకునేందుకు అందుబాటులో ఉంటానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. తిరగి వంద రోజులలో జరిగే అభివృద్ధి సంక్షేమం గురించి వివరించేందుకు తలుచుకుంటారని తెలిపారు. ఈ సంధబ్బంగా టీడీపీ గ్రామ నాయ కులు భాస్కర్ రెడ్డి, మాడెం సుధాకర్ రెడ్డిలు మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా దొరసాని పల్లె ప్రజలు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డికి అండగా నిలిచారని గుర్తు చేశారు. గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని గ్రామ అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు ప్రసాద్, బీజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి కృష్ణప్రదీప్ రెడ్డి, జనసేన నాయకులు సుంకర మురళీ, సర్పంచ్ అరవ ఈశ్వరమ్మ, ఎండీఓ కుళ్లాయమ్మ, టిడిపి నాయకులు ఈవి సుధాకర్ రెడ్డి, అరవ మునివర, చౌటపల్లె లక్ష్మిరెడ్డి మరియు గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే వరద

ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:



ప్రతి పేదవాడికి పట్టెడు అన్నం పెట్ట డమే ధ్యేయంగా ఎన్డీఏ ప్రభుత్వం ఎన్ని కలలో ఇచ్చిన హామీల మేరకు శుక్రవారం ప్రొద్దుటూరులోని విజయకుమార్ సర్కిల్ టిబి రోడ్డు నందు అన్న క్యాంటీన్ రూ.5 భోజనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నం ద్యాల వరదరాజుల రెడ్డి. అనంతరం భో జనాల నాణ్యతపై అక్కడ భోజనం చేస్తు న్న వారిని అడిగి తెలుసుకున్న ఆయన కార్యకర్తలతో కలిసి భోజనం చేశారు. తేదేపా నాయకుడు బద్వేలి రవీంద్రారెడ్డి వారి పెద్దనాన్న బద్వేలి రాఘవరెడ్డి జ్ఞాపకార్థం 500మందికి ఉచితంగా భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మండల అధ్యక్షులు నం ద్యాల రాఘవరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, మున్సిపల్కమీషనర్ రఘునాధరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి, తెలుగుదేశం, జనసేన, భాజాపా పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'అభిషేక్ రెడ్డి' కి ఫ్లాగ్ బేరర్ ఆఫ్ ఇండియన్ హయ్యర్ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్

రాజంపేట అర్బన్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:



అన్నమాచార్య విశ్వవిద్యాలయ ప్రో ఛాన్సలర్ అభిషేక్ రెడ్డికి ఫ్లాగ్ బేరర్ ఆఫ్ ఇండియన్ హయ్యర్ ఎడ్యుకేషన్ స ర్టిఫికెట్ను యూరోపియన్ అసోసియేషన్ ఇంటర్నేషనల్ ఎ డ్యుకేషన్ అందజేసింది. అభిషేక్ ఈనెల 18, 19 తేదీలలో ఫ్రాన్స్ పర్యటన చేశారు. ఈ పర్యటనలో ఆయన టులౌస్ నగరంలో నిర్వహించిన యూరోపియన్ అసోసియేషన్ ఫర్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్(ఈ ఎ ఐ ఈ) సదస్సులో పాల్గొ న్నారు. ఈఎఐఈ యూరోపియన్ ఉన్నత విద్యా రంగంలో అంతర్జాతీయకరణకు సంబంధించి నిపుణుల అవగాహణ, నెట్ వర్కింగ్, వనరుల ప్రధాన కేంద్రంగా పనిచేస్తుంది. ఈ సదస్సు ద్వారా, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉన్నత విద్యాసంస్థల మధ్య గ్లోబల్ లర్నింగ్ అనుభవాలను పెంచుకోవడమే లక్ష్యం. ఈ సంధబ్బంగా ఫ్రా న్స్లోని భారత రాయబారి కార్యలయం నుండి మాదవ్ ఆర్. సుల్పులే, మొదటి కార్యదర్శి మరియు సదాఫ్ చౌదరి, భారత కాన్సులేట్ జనరల్ ప్రతినిధులు, ఆయనకు సన్మానం చేశారు. అభిషేక్ రెడ్డి పర్య టన విద్యారంగంలో కీలకమైన అడుగు అని అన్నమాచార్య యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్.మ ల్లికార్జున రావు, కళాశాల వైస్చైర్మెన్ చొప్ప ఎల్లారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ పేర్కొ న్నారు.

## పోలా వెంకటరెడ్డి ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన

రాజంపేట అర్బన్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:



కంటి చూపు ప్రసాదించడమంటే జీవితం లో వెలుగు నింపడమే అని రాజంపేట ఎ మ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక కాకతీయ కాలేజీలో దివం గత రాజంపేట మాజీ సర్పంచ్ పోలా వెంకటరెడ్డి శత జయంతి సంధర్భంగా శంకర్ నేత్రాలయ, పోలా కాకతీయ విధ్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. రాజంపేట పరిసర ప్రాంతాల ప్రజలకు ఇది మంచి అవ కాశం అన్నారు. నిజాయితీ నేతగా ప్రజల్లో ఎంతో పేరున్న పోలా వెంకటరెడ్డి శతజయంతి సంధర్భంగా కుమారులు మున్సిపల్ చైర్మెన్ పోలా శ్రీనివాసులు రెడ్డి, కౌన్సిలర్ పోలా వెంకటరమణ రెడ్డిలు ప్రజలకు సేవ చేసేందుకు మంచి కార్యక్రమం ఏర్పాటుచేశారని అభినందించారు. మున్సిపల్ చైర్మెన్ పోలా శ్రీనివా సులు రెడ్డి మాట్లాడుతూ నేత్ర వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వారం రోజుల పాటు వైద్యులు అందుబాటులో ఉంటారన్నారు. శిబిరానికి మొదటి రోజే 400మంది తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మెన్ చొప్పా ఎల్లారెడ్డి, కసిరెడ్డి రాజారెడ్డి, వెలగచర్ల సుబ్బారెడ్డి, యానాది రెడ్డి, సాయి వైభవ్రెడ్డి, పోలా ధీరజ్ రెడినడ, మాజీ డీసీఎంహెచ్ చైర్మెన్ దండు గోపి పాల్గొన్నారు.

## మొక్కలు మానవాళి మనుగడుకు మూలాధారాలు

ఖాజీపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:




పేరుతో ఒక చెట్టు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఖాజీపేట మే జర్ పంచాయతీ సెక్రటరీ రమణారెడ్డి పేర్కొన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా "తల్లి పే రు మీద చెట్టు" కార్యక్రమం ఖాజీపేట గ్రామ పంచా యతీ నందు శుక్రవారం ఖాజీపేట సచివాలయం-2 వద్ద నిర్వహించడం జరిగింది. అదేవిధంగా జడ్పీహె చ్ఎస్ గర్ల్స్ హైస్కూల్ నందు స్వచ్ఛత పైన మూ డు ఈవెంట్స్ క్విజ్ కాంపిటీషన్, మ్యూజిక్/సింగిం గ్, స్వచ్ఛత సంవద్ నిర్వహించి ప్రైజ్ మనీ మొదటి బహుమతి 500రూపాయలు, రెండవ బహుమతి 300రూపాయలు, మూడవ బహుమతి 200 రూపాయలు ఇచ్చి పిల్లలనుకూడ స్వచ్ఛత వైపు ప్రోత్స హించడంలో భాగంగా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రటరీ రమణారెడ్డి మా ట్లాడుతూ భవిష్యత్తు అవసరాల నిమిత్తం మొక్కలు మానవాళికి మూలధారమైనవని అన్నారు. గ్రామాల్లో ఇంటి పరిసర ప్రాంతాలలో, రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటడం వల్ల మంచి గాలితో పాటు వాతావరణం అనుకూలంగా ఉండి ప్రజలకు, జంతు జాలము, పక్షులకు కూడ ఉపయోగకరమని అన్నా రు. ఈ కార్యక్రమంలో ఏపీఓ చంద్రశేఖర్ఓ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ తప్పనిసరి

రాజంపేట అర్బన్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:



ప్రభుత్వ జిల్లా పరిషత్, ఏపీ మోడల్ స్కూ ల్లతో పాటు అన్ని ప్రాధమిక, ఉన్నత పాఠశా లలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ను త ప్పనిసరిగా ఏర్పాటుచేయాలని స్కౌట్స్ అండ్ గైడ్స్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి కోరారు. శుక్రవారం రాజంపేట లోని జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్లో స్కౌ ట్స్ అండ్ గైడ్స్ యూనిట్ లీడర్స్కు ప్రారంభ కోర్స్ నందు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధబ్బంగా ఆయన మాట్లాడుతూ స్కౌట్స్ యూనిట్ ఉన్న ప్రతి పాఠశాలలో ప్రవేశ ద్వారం వద్ద స్కౌ టపేరుతో బోర్డును ఏర్పాటుచేయాలన్నారు. గత సంవత్సరం యూనిట్ ఏర్పాటుకోసం రిజిస్ట్రేషన్ చేసిన వారు ఈ సంవత్సరం కూడ రెన్యువల్ రిజిస్ట్రేషన్ను తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. బాలురు (స్కౌట్స్), బాలికలు(గైడ్స్)తో కూడి స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్స్లలో బాలురకు ఒక యూనిట్, బాలికలకు మ రోక యూనిట్ ఏర్పాటుచేయాలన్నారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటే అదనపు యూనిట్లను కూడ ఏర్పాటుచేసుకోవచ్చున్నారు. ప్రస్తుత బిగినర్స్ కోర్స్ శిక్షణ అనంతరం స్కౌట్స్ మాస్టర్లకు, గైడ్ కెప్టెన్లకు బేసిక్ శిక్షణ ఇచ్చి వారికి సర్టిఫికెట్ ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ యూ నిట్ నందు చేరిన విద్యార్థులకు రెండు సంవత్సరాలు శిక్షణా కార్యక్రమం, క్యాంపులలో భోజన వసతి ఉచితంగా అందించబడుతుందన్నారు. ఈ రెండు సంవత్సరాల శిక్షణలో త్రితియసోపానం, రాజ్య పుర స్కార్ కోర్స్ ఎగ్జామ్నిర్వహించి ప్రతిభ చూపిని వారిని గవర్నర్చే జారీ చేయబడిన సర్టిఫికెట్స్ ప్రధానం చేయబడుతుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమ లో ప్రధానోపాధ్యాయురాలు జయలక్ష్మి, అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమీషనర్ లక్ష్మీకర్, ఉపాధ్యాయులు హరిప్రసాద్, లక్ష్మినారాయణ, వివిధ పాఠశాలల నుండి వచ్చిన స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు పాల్గొన్నారు.

## దొంగతనాలతో హడలెత్తుతున్న పట్టణ వాసులు, వాహనచోదకులు

ముద్దనూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:

దొంగల భయంతో హడలెత్తుతున్న పట్టణ వాసులు, వాహణ చోదకులు. జాతీయ రహదారుల ప్రక్కన ఉన్న దుకాణాలు రహదారి వెంబడి నియంత్రికల సమీపంలో లారీలు ఆపీ వారిని భయభ్రాంతులకు గురి చేసి వారి వద్ద నుంచి నగదు, సెల్ఫోన్లను అపహరిస్తున్నట్లు బాధితులు వాపోయారు. అర్ధరాత్రి సమయా లలో దుకాణాల వద్ద తాళం చెవులను పగలగొట్టి, చొరబడి నగదు విలువైన వస్తువులను అపహరకించుకు పోవడంతో ముద్దనూరు మండల వాసులు దుకాణాదారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. గురువా రం అర్ధరాత్రి మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ సమీపంలోని నియంత్రికల వద్ద తమిళనాడు రాష్ట్రానికి చెందిన రెండు లారీలను ఆపి కొంతమంది వ్యక్తులు లారీ డ్రైవర్లను భయభ్రాంతులకు గురి చేసి వారి వద్ద నుంచి నగదు, చరవాణులను దొంగలించడంతో శుక్రవారం బాధితులు స్థానిక పోలీసులకు ఆశ్రయిం చారు. పోలీసులు ఇలాంటి ఘటనలపై సీసీ టీవీల పుటేజ్ల ఆధారంగా దర్యాప్తు చేపడుతున్నట్లు బాధి తులు తెలిపారు.

## చాపాడులో ఇతి మంచి ప్రభుత్వం కార్యక్రమం

చాపాడు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన చాపాడులో శుక్రవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎంపీడీఓ శ్రీధర్ నాయుడు ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారిని డాక్టర్ విజయలక్ష్మి హాజరయ్యారు. ఈ సంధబ్బం గా సంక్షోభంలోనూ సంక్షేమం, అభివృద్ధికి రెక్కలు, ప్రజలు కోరుకున్న పాలనకు వంద రోజుల అనే నినాదంతో ఇంటిం టికి ఇది మంచి ప్రభుత్వం అనే స్టిక్కర్లను అతికించారు. ముందుగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సం ధర్బంగా నిరుద్యోగులకు మెగా డీఎస్సీతో పాటు, ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు, పంచాయ తీలకు నిధులు, పింఛన్ల పెంపు, సమస్య వరదపై కూటమి ప్రభుత్వ విజయంతో పాటు కొన్ని అంశాలు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి రాధాకృష్ణ వేణి, పంచాయతీ కార్యదర్శి ధనుంజయ బాబు, స్థానిక నాయకులు హర్ష వర్ధన్ రెడ్డి, అక్బర్ సలీం, మంగపట్నం సుబ్బరాయుడు, కిరణ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హి భారత్పై అవగాహణ

దువ్వూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:



స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నందు స్వచ్ఛతా హి భారత్ కార్యక్రమంపై అవగాహణ నిర్వహించారు. ఈ సంధబ్బంగా స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆ వరణలో వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ సం ధబ్బంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అందులో భాగంగా పరిశుభ్రత కార్యక్రమాలు చేటప్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వసంతకుమార్, ఏఈ సుబ్రమణ్యం, మండల టీడీపీ కన్వీనర్ బోరెడ్డి వెంకట మణారెడ్డి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వసతి గృహాల్లోని పిల్లలను సొంత బిడ్డల్లా భావించాలి

రాయచోటి, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:

ప్రభుత్వ వసతి గృహాల్లో డబ్బులు లేని పిల్లలు, నిరుపేద పిల్లలు చదువుకోవడానికి వస్తారు. వారంద రినీ సొంత బిడ్డల్లా భావించి బాగా చదువుకునేలా ప్రోత్సహించడమే సంక్షేమ శాఖల అధికారులు హాస్టల్ వార్డెన్ బాధ్యత అని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లో సమావేశాలలో జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమశాఖల అధికారులు, హాస్టల్ వార్డెన్లతో జిల్లా కలెక్టర్ సమావేశమయ్యారు. విధుల్లో నిర్లక్ష్యం, అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవన్నారు. తాను, జేసీ, ఇద్దరు సబ్ కలెక్టర్లు, ఆర్డీవో ప్రతి వారం ఒక హాస్టల్, పాఠశాలను సందర్శిస్తామని చెప్పారు.

## ఆరోగ్యకరమైన జీవితాలకు పరిసరాల శుభ్రత ఎంతో ముఖ్యం




చెన్నూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

సమాజంలో అందరూ ఆరోగ్యకరమైన జీవితాలను పొందాలంటే పరిసరాల శుభ్రత ఎంతో అవసరమని ఎంపిపి చీర్లసురేష్యాదవ్ అన్నారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ సేవా కార్యక్రమంలో భాగంగా మండల అధికారులతో కలిసి శుక్రవారం ఆయన మొక్కలు నాటే కార్యక్ర మం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటితే అవి చెట్లుగా పెరిగి వాతావరణ కాలుష్యాన్ని నియంత్రిస్తాయన్నారు. ఎవరికి వారు తమ ఇళ్లతోపాటు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకుని ఆరోగ్య పరిపక్వత కోసం ప్రజాప్రతినిధులు అధికారుల సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని వివరించారు. అందుకోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడంతో అనారోగ్యం దరిచేరదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుబ్రమణ్యశర్మ, విస్తర ణాధికారి సురేష్బాబు, పంచాయతీ కార్యదర్శులు రామసుబ్బారెడ్డి, సుప్రియ రెడ్డి, శివకుమార్రెడ్డి, విఆర్ ఓ భాస్కర్రెడ్డి, నాయకులు ఇందిరెడ్డి శివారెడ్డి, భాస్కర్ పలువురు సచివాలయ ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ ఎక్కడ..!

కడప కార్పొరేషన్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:




ఉచిత ఇసుక లేదని, 85లక్షల టన్నుల స్టాక్ ఉండేదని, కానీ ఇప్పుడు కేవలం 15లక్షల టన్నులు మాత్రమే ఉందని 65 లక్షల టన్నులు ఇసుక టీడీపీ నేతలు దోచుకెళ్లారని వైసీపీ కడప జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్రెడ్డి ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన ఎన్డీయే కూటమి తెదేపా ప్రభుత్వం వంద రోజుల పరిపాలన పూర్తి వైఫల్యం చెందిందని టీడీపీ ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్ అయిందని ధ్వజమెత్తారు. శుక్రవారం కడప వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మట్లాడారు. ఈ వంద రోజుల్లో చంద్రబాబు ఏదో ఘనకార్యం చేసినట్లు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. వృద్దులకు పింఛన్లు తప్ప ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని ధ్వజమెత్తారు. సూపర్ సిక్స్ హామీలు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. సంపద సృష్టిస్తానని చెప్పిన చంద్రబబాబు ప్రజల సొమ్మును దోచుకోవడం అప్పులు చేయడం సిగ్గు చేటన్నారు. 18 ఏళ్లు నిండిన మహిళలకు రూ.15వేలు, ఉచిత బస్సు ప్రయాణం, 3 గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం లాంటి పథకాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఉచిత ఇసుక ఇస్తానని చెప్పి డబ్బులు గుంజుతున్నాడని విమర్శించారు. తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు అమరావతి, విజయవాడ వరద ముంపు విషయాన్ని డైవర్ట్ చేయడానికి తిరుమల లడ్డు అంశాన్ని తెరపైకి తెచ్చారని నిప్పులు చెరిగారు. ఇలాంటి సీఎం దేశంలో ఎక్కడా ఉండరని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను మోసం చేయాలని చూస్తే మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. ఈవీఎంల ద్వారా వచ్చిన ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెబుతారని తెలిపారు. 40 మర్డర్లు అనేక మానభంగాలు చేసి ప్రజల్లో అభాసుపాలైన టీడీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఇప్పుడు ఎన్నికలు పెట్టినా తమ వైసీపీ 175 సీట్లు గెలుస్తుందని జోస్యం చెప్పారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమశాఖ మాజీ ఛైర్మన్ పులి సునీల్కుమార్, కార్పొరేటర్ పాకా సురేష్, శ్రీరంజన్రెడ్డి, మునిశేఖర్రెడ్డి పాల్గొన్నారు.

## డయల్‌యువర్ డీఎం కార్యక్రమంలో 11 ఫోన్‌కాల్స్

**పీలేరు, సెప్టెంబరు 20 ప్రభాతవార్తః**

స్థానిక డిపో కార్యాలయంలో డిపో మేనేజరు బండ్లకుమార్ గారు నిర్వహించిన డయల్‌యువర్ డీఎం కార్యక్రమంలో శుక్రవారం 11 ఫోన్‌కాల్స్ వచ్చాయన్నారు. నాగేంద్రనాయుడు (పీలేరు) పీలేరునుంచి శ్రీశైలంకు బస్సు నడుపుతున్నందుకు హర్షం వ్యక్తం చేశారు, అలాగే అరుణాచలంకు ప్రత్యేక బస్సులను నడపాలని కోరారు. శ్రీసాయి (బెంగుళూరు) పీలేరు నుంచి యల్లహంక, మనిశంకరి స్కిల్ బోర్డు, కోటిలింగాలకు విద్యాధరణపురం బెంగుళూరుకు బస్సు నడపాలని కోరారు. శ్రీఅమత తేజ(పీలేరు') ఆర్టీసీ బస్టాండు నందుస్టాల్స్‌లో ఎమ్మార్పీధరలకు వస్తువులు విక్రయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రామచంద్ర(మదనపల్లె) పీలేరు- యల్లహంక బస్సు నడపాలని కోరారు శ్రీనివాసులు హెచ్ఎం (బైరెడ్డిపల్లె) పీలేరు- చిత్తూరు 6గంటల సర్వీసు 10 నిమిషాలు ముందు వెలుతున్నందున చర్యలు తీసుకోవాలని కోరారు స్వరూపారాణి (ఉపాధ్యాయురాలు) పీలేరు-సదుం 3.30 గంటల సర్వీసు బస్సు 5నిమిషాలు ఆలస్యం చేయాలని కోరారు. నాగభూషణం( సంబేపల్లె) పీలేర- రాయచోటి బస్సులు ప్రకాష్‌నగర్ వద్ద ఆపడం లేదు చర్యలు తీసుకోవాలన్నారు. షబ్బీర్( కదిరాయచెరువు) పీలేర-మదనపల్లె సర్వీసులను సక్రమంగా సమయపాలన పాటించాలన్నారు. రామాంజులు పీలేరు- పింఛా మీదుగా రాయవరం సర్వీసు నడపాలని కోరారు వేణుగోపాల్ (పీలేరు) పలమనేరు నుంచి కలికిరి మీదుగా రాయచోటి నడపాలని కోరారు. పై సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని డీఎం బండ్లకుమార్ తెలిపారు.

## గ్రామ పంచాయతీలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

**పీలేరు, సెప్టెంబరు 20 ప్రభాతవార్తః**

కూటమి ప్రభుత్వం వందరోజుల పరిపాలన పూర్తైన సందర్భంగా అన్ని గ్రామ పంచాయతీలలో 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని సచివాలయ సిబ్బంది , స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామ పంచాయతీలోని అన్ని ఇళ్లను సందర్శించి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించి ప్రభుత్వ సందేశాన్ని కరపత్రాల రూపంలో ప్రతి ఇంటికి అందించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం 9గంటలకు పీలేరు గ్రామ పంచాయతీ నందు ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన ప్రజావేదిక పేరుతో సమావేశం నిర్వహించబడును. ఈ కార్యక్రమానికి ప్రజలు హాజరుకావాల్సిందిగా కోరారు. అలాగే ప్రజలకు సమస్యలు ఏమైనా ఉంటే ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేయవచ్చునని ఎంపీడీఓ తెలిపారు.

## మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి

**పీలేరు, సెప్టెంబరు 20 ప్రభాతవార్తః**



నియోజకవర్గంలోని కలకడ మండలంలోని అన్ని పంచాయతీ కార్యాలయలలో, ప్రభుత్వ పాఠశాలల ఆవరణంలో 540 మొక్కలు నాటారు. పచ్చదనం పరిశుభ్రతలో ఆయా గ్రామాల ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని ఎంపీడీఓ పరమేశ్వర్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డీ లతీఫ్‌ఖాన్, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమానికి ముక్కా వరలక్ష్మీ

**ఓబులవారిపల్లె, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:**



మండలంలోని ముక్కవారిపల్లె పంచాయతీలోని స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పలు అభివృద్ధి పనులను గురించి, ప్రజల సమస్యలు గురించి రైల్వేకోడూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి ముక్కారూపానందరెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మీ స్వయంగా పరిశీలించారు. అనంతరం మొక్కలు నాటి గ్రామ సమస్యల గురించి సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే తీరుస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో పలు శాఖాధికారులు, ఎన్డీఏ కూటమి ముఖ్య నాయకులు, సర్పంచులు, గ్రామ ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జనసేన మీడియా రెప్రజెంటీవ్ హెడ్‌ను కలిసిన జనసేన ఎమ్మెల్యే

**ఓబులవారిపల్లె, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:**



జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ జనసేన నాయకులు రిప్రజెంటేటీవ్ హెడ్ అజయ్‌కుమార్ వేములను శుక్రవారం విజయవాడ పార్టీ కార్యాలయంలో కలిశారు. ఆయనతో పాటు జనసేన నాయకులు తాతంశెట్టి నాగేంద్ర, రాయలసీమ కన్వీనర్ జోగినేని మనీ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. రైల్వేకోడూరు నియోజకవర్గ అభివృద్ధి గురించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న నాయకులను గుర్తించాలని వారి పార్టీ సిద్ధాంతాల గురించి తెలిపారు. అదే విధంగా వారి డిమాండ్లను సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించాలని వినతి

**ఓబులవారిపల్లె, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:**



ఏపీ రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ ముక్కా సాయి వికాస్‌రెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఉండవల్లి సీఎం నివాసం వద్ద నారా లోకేష్‌ను కలిశారు. పలు సమస్యల గురించి మంత్రికి తెలిపారు. అనంతరం స్పందించిన మంత్రి లోకేష్ రైల్వేకోడూరు అభివృద్ధికి, ప్రజలకు మరియు యువతకు అవసరమైన చర్యలు త్వరలో తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగింది.

## కేసీ కెనాల్ తుమ్మచెట్లు తొలగింపు

**మైదుకూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**

మైదుకూరు మున్సిపాలిటీలోని శాంతి నగర్ ఏరియాలో ఉన్న కేసీ కెనాల్ కాలువ పై తుమ్మ చెట్ల పొదలను టిడిపి క్లస్టర్ 21,22వ వార్డు ఇన్చార్జి ఆకుల.కృష్ణయ్య ఆధ్వర్యంలో జేసీబీ ద్వారా శుక్రవారం తొలగించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉండేందుకు శాంతినగర్ కేసీ కెనాల్ కట్టమీద ఉన్న వ్యర్థాలను పరిశుభ్రం చేశారు. శాంతినగర్ బూత్ ఇన్చార్జి ఐ.ప్రసాద్, సుధాకర్, దేవ తదితరులు పాల్గొన్నారు.

## 30 ఏళ్లుగా స్మశాన వాటిక కోసం పోరాటం చేస్తున్నాం

**తంబళ్లపల్లె, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలం అన్నగారిపల్లె పంచాయతీ హెడ్ క్వార్టర్‌లో గత 30 ఏళ్లుగా స్మశాన వాటిక కోసం ప్రజలు పోరాటం చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం అన్నగారిపల్లి సర్పంచ్ ఉదయ్‌కుమార్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రవిచంద్ర నాయుడు, వెంకట శివారెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటప్ప, గ్రామస్థులు గ్రామంలో ప్రభుత్వ స్థలాన్ని కొందరు ఆక్రమిస్తున్నారని ఈ విషయమై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. వెంటనే ఈ స్థలంపై చర్యలు తీసుకొని స్మశాన వాటికకు ఆ స్థలాన్ని కేటాయించాలని తహసీల్దారుకు ఫిర్యాదు చేశారు. ఆయన వెంటనే స్పందించి అన్నగారిపల్లిలో స్మశాన వాటిక లేకపోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తూ స్మశాన వాటిక ఏర్పాటుకు స్థలం క్షేత్రస్థాయిలో పరిశీలించి కచ్చితంగా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. తహసీల్దారు హామీతో అన్నగారిపల్లి ప్రజలు మాకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎస్టీ మినీ గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన ఎస్టీ కమీషనర్

**రైల్వే కోడూరు అర్బన్, సెప్టంబర్20,ప్రభాత వార్త :**



రైల్వే కోడూరు నియోజకవర్గంలోని అనంతరాజంపేట పంచాయితీలో నెలకొల్పిన అంబేద్కర్ ఎస్టీ మినీ గురుకులాన్ని శుక్రవారం ఎస్టీ కమీషనర్ నెంబర్ శంకర్ నాయకన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గత రెండు రోజులుగా ఎస్టీ గురుకుల పాఠశాలకు సంబందించిన కథనాలు రావడంతో ఆయన మీనా గురుకులాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినీల దగ్గర వంట పనులు చేయిస్తూ చదువు చెప్పకుండా ఇలాంటి పనులకు వాడడం జరిగిందని ఆయన నివేధికలో తెలిపారు. మరియు విద్యార్థినీలను విచారించారు. వారు చెబుతున్న వారి ధీన గాథ విని చలించిపోయారు. ఈసందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ వారి రిపోర్టులను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లి విద్యార్థులకు న్యాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమమంలో జెడ్పీటీసీ రత్నమ్మ, సర్పంచ్ శంకరయ్య, ఎంపీటీసీ మరియు జనసేన పార్టీ రెడ్డెయ్య, రెవెన్యూ అధికారులు మరియు అన్ని విభాగాల వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులను మందలించడం జరిగింది.

## స్వచ్ఛతా హీ సేవా లో పాల్గొన్న కూటమి యువ నాయకులు

**పెనగలూరు, సెప్టంబర్20,ప్రభాత వార్త :**



దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సెప్టంబర్ 17 నండి అక్టోబర్02వ తేదీ వరకు దేశ ప్రజలందరూ పరిసరాలను శుభ్రంగా ఉంచడంతో పాటు మొక్కల్ని నాటవలసినదిగా పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగా పెనగలూరు మండలంలోని కూటమి నాయకులు తాటిబోయిన ధనయ్య, అలిశెట్టి నవీన్ రాజు, పొగడతోటి హరిబాబు, సిద్దవరం శ్రీకాంత్ లు ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఎంతో ఉన్నతమైన ఆలోచనా చేశారని, పరిశుభ్రత, పచ్చదనం చాలా అవసరమని పరిశుభ్రత పచ్చదనం చాలా అవసరమని మండలంలోని ప్రతి ఒక్కరూ మొక్కను నాటితే పర్యావరణాన్ని కాలుష్యం నుండి కాపాడిన వారు అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వరప్రసాద్, పంచాయితీ కార్యదర్శి సుబ్బ రాయుడు, ఎప్ఏ శ్రీహరి, నాయకులు టంగుటూరి మురళి కృష్ణ,పంతగాని రత్నయ్య, గానుగపెంట వెంకటయ్య, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## మాడల్ స్కూల్ కు బస్సులు నడపండి

**పెనగలూరు, సెప్టంబర్20,ప్రభాత వార్త :**



మండలంలోని మాడల్ స్కూల్ కు మండల కేంద్రం నుండి బస్సులు నడపాలని టిడిపి నాయకుడు మారంరెడ్డి డిపో మేనేజర్‌ను కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన డిపో మేనేజర్ కు పిల్లలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి సరైన సమయానికి బస్సులు లేక చాలా అవస్థలు పడుతున్నారని తెలియజేశారు. వారి అభ్యర్థనను విన్న డిపో మేనేజర్ స్కూల్ సమయానికి బస్సులు నడుపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమమంలో టిడిపి నాయకులు శివ, మురళీ కృష్ణ, తాటిబోయిన ధనయ్య, షేక్ షామీర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలు అడ్డుకోవాలి

**కడప కార్పొరేషన్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:**

ప్రభుత్వ భూములు, స్థలాలను ఆక్రమించు కుంటున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు మచ్చయ్యగారి నాగ మల్లేష్ అన్నారు. కడప నగరంతో పాటుగా జిల్లాలోని వివిధ ప్రాంతా ల్లోని భూములు కబ్జాలకు గురై అక్రమ నిర్మా ణాలు వెలుస్తున్నాయని తెలిపారు. శుక్రవారం కడప నగరంలో విలేకరులతో ఆయన మాట్లా డుతూ మైదుకూరు మండలంలోని నంద్యాలం పేట గ్రామంలో 11.21 ఎకరాల ప్రభుత్వ భూమి అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని చెప్పారు. జిల్లా కలెక్టరు, ఆర్డీవోలకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధులు సాధినేని యామిని శర్మ, బిట్రా శివనారాయణల దృష్టికి తీసుకెళ్లామన్నారు. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని వారు కడప జిల్లా కలెక్టరుకు ఫోన్ ద్వారా కోరారని పేర్కొన్నారు. ప్రభుత్వ భూమిని కాపాడాల్సిందిగా ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల భారీ ఎత్తున ముట్టడి చేస్తామన్నారు.

## సీఎంను కలిసిన లారీ సుబ్బరాయుడు

**చిట్వేలి, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:**



రాష్ట్ర సీఎం నారా చంద్రబాబునాయుడును శుక్రవారం మండల టీడీపీ సీనియర్ నాయకులు కాకర్ల (లారీ) సుబ్బరాయుడు రాష్ట్ర పరిపాలనా భవనంలో కలిసి వరద బాధితుల సహాయార్థం రూ.50వేలు విరాళాన్ని అందించారు. టీడీపీ కష్టకాలంలో ఉన్నప్పుడు మండల వ్యాప్తంగా తాను పార్టీకి చేసిన సేవలను సీఎంకు వివరించారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరిని గుర్తుంచుకుంటామని, సీఎం తనకు ప్రత్యేక అభినందనలు తెలిపారని కాకర్ల సుబ్బరాయుడు అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాలు, రామాంజనేయులు, కాటూరు నరసింహులు, వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి ఆటో నడిపిన వ్యక్తికి జైలు శిక్ష, రూ.2500 జరిమానా

**కడప క్రైం, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:**

మద్యం సేవించి ఆటో నడుపుతూ పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డ వ్యక్తికి 7 రోజులు జైలు శిక్ష, రూ.2500 జరిమానా విధిస్తూ కడప ఫస్ట్ స్పెషల్ జేఎస్‌సీఎం కోర్టు తీర్పు ఇచ్చింది. గోటూరు గంగాధర్ ఈ నెల 19న మద్యం సేవించి ఆటో నడుపుతూ ట్రాఫిక్ పోలీసుల తనిఖీలో పట్టుబడ్డాడు. కేసు నమోదు చేసిన ఎస్సై తాహిర్ హుసేన్ కోర్టుకు అప్పగించడంతో ఫస్ట్ స్పెషల్ జుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు మెజిస్ట్రేట్ శ్రీమతి మంగళగౌరి 7 రోజులు జైలు శిక్ష, రూ.2500 జరిమానా విధించినట్లు కడప తాలూకా సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

## టిడిపి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుకు శ్రీకారం

**అట్లూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టినట్లు బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త యువ నాయకుడు రితీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం సమీపంలోని సచివాలయ సభా భవనం వద్ద మండల అధ్యక్షురాలు రమాదేవి, మండల ప్రత్యేక అధికారి వెంకటసుబ్బయ్య,ఎంపీడీవో సుజాతమ్మ,సీనియర్ నాయకులు ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి,మండల నాయకులు పోతిరెడ్డి రెడ్డయ్య కాంట్రాక్ట్ నంద గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా క్రాస్ రోడ్డు లో సిసి రోడ్లకు నాలుగున్నర లక్షలకు శంకుస్థాపన గ్రామ సభకు ముఖ్య అతిథిగా రితీష్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 రోజుల తెలుగుదేశం పార్టీ పరిపాలన గురించి ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.అధికారులు గ్రామ సచివాలయ సిబ్బంది ప్రజలకు వివరించాలని కోరారు.చంద్రబాబు ప్రభుత్వంలో పింఛన్ల పెంపు,అన్నా క్యాటీన్లను ప్రారంభం,మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలతో పాటు వరదల్లో నష్టపోయిన ప్రజలకు పరిహారం ఇచ్చి ఆదుకోవడం జరిగిందన్నారు.వరదల్లో రాత్రి, పగలు అన్న తేడా లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా వరద ప్రాంతాల్లోనే ఉండి సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేయడం జరిగిందని.ఏ ముఖ్యమంత్రి కూడా సహసించ లేని విధంగా సిఎం చంద్రబాబు నాయుడు స్పందించారని చెప్పారు.ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ తాసిల్దార్ రవిశంకర్,ఏపిఎం సురేష్, ఏవో భాస్కర్ బాబు పార్టీ నాయకులు అధికారులు గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులుగా కొండపల్లి సుబ్బారావు



**బద్వేలు అర్బన్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :**

జన విజ్ఞాన వేదిక బద్వేలు గౌరవాధ్యక్షులుగా యోగివేమన యూనివర్సిటి ఈసీ మెంబర్ కొండపల్లి సుబ్బారావును రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏడి. దేవదత్తం, జిల్లా గౌరవ సలహాదారుడు చింతంరెడ్డి రామచంద్రారెడ్డి, కన్యకా పరమేశ్వరి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వెంకట సుబ్బారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బాల ఓబయ్య, సీనియర్ నాయకులు పోలంకి శ్రీరాములను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ముందుగా ఈ నెల 25వ తేది జరగబోయే చెకుముకి స్కూల్ స్థాయి మండల స్థాయి పరీక్ష గోడపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం జన విజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులుగా కొండపల్లి సుబ్బారావు మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి తనను ఈ పదవికి ఎన్నుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషిచేస్తూ తనవంతు తోడ్పాటునందిస్తానని, రాబోయే రోజులలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించేలా సభ్యుల సహకారంతో ముందుకు సాగుతానని ఆయన పేర్కొన్నారు. అలాగే ఈ నెల 25వ తేది చెకుముకి పాఠశాల స్థాయి పరీక్షలు, మండలస్థాయి సైన్స్ సంబరాలు రేపు నెల 1వ తేదిన జరుగుతాయన్నారు.పలువురిని కమిటి సభ్యులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు పెసల నారాయణ, కొండయ్య, మహబూబ్‌బాష, శ్రీనివాసులు, శివ ప్రసాద్, జాన్‌అరుణ్‌కుమార్, ఓబయ్య పాల్గొన్నారు.

## శివాజీ నగర్‌లో వైవీయూ ఎన్ఎస్ఎస్ సేవలు

**వైవీయూ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**



యోగి వేమన యూనివర్శిటి వాలంటీర్లు సికె దిన్నె మండలం శివాజీ నగర్‌లో స్వచ్ఛత సేవలను నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ -9 ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె. శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. ఎన్ఎస్ఎస్ వైవీయూ సమన్వయకర్త డాక్టర్ ఎన్. వెంకటరామిరెడ్డి హాజరై విద్యార్థులకు పలు సూచనలు చేశారు.

## వైవీయూలో రూసా ప్రాజెక్టు ఫెలోల నియామకం

**వైవీయూ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**



యోగి వేమన విశ్వవిద్యాలయంలో ముగ్గురు రూసా ప్రాజెక్టు ఫెలోల నియామకం జరిగింది. మెటీరియల్ సైన్సు నానోటెక్నాలజీ ఆచార్యులు ఎం.వి శంకర్, సహ ఆచార్యులు డాక్టర్ ఎస్. ఆధినారాయణరెడ్డి, డాక్టర్ మమత కుమారి మార్గదర్శకత్వంలో కె. బాలసుబ్బారావు, కేదారేశ్వర్, వి.సంతోష్‌లను ప్రాజెక్టు ఫెలోలుగా నియమిస్తూ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి, కులసచివులు ఆచార్య ఎస్. రఘునాథరెడ్డి, నియామకపు పత్రాలు అందజేశారు. నాణ్యమైన పరిశోధనలు, పత్రాలు రూపకల్పన జరగాలని వారికి సూచించారు. రూసా డైరెక్టర్ డాక్టర్ తుమ్మల చంద్రశేఖర్ మాట్లాడుతూ రూసా 2.0 మార్గదర్శకాల ప్రకారం ప్రతి ప్రాజెక్టుకు వైవీయూ రూ 10 లక్షలు మంజూరు చేశామన్నారు. నాణ్యమైన పరిశోధనల కోసం ప్రాజెక్టు ఫెలోలు నిరంతరం పరిశోధనలపై శ్రద్ధ పెట్టి వైవీయూకు మంచి పేరు తీసుకురావాలన్నారు.సాగాలని సూచించారు.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

**సిద్దవటం, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:**



సిద్దవటం మండలం మాధవరం మేజర్ గ్రామ సచివాలయం-2 నందు శుక్రవారం జరిగిన ఇది మంచి ప్రభుత్వం వంద రోజుల పరిపాలనపై రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ జయసింహ మండల అభివృద్ధి అధికారి జవహర్ బాబు, పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ శ్రీవిద్య, గ్రామ సర్పంచ్ జానకీరామయ్య, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ మునిశేఖర్‌రాజు, తెదేపా ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు డా.వవీర భద్రుడు, తెలుగు యువత పార్లమెంటు ఉపాధ్యక్షులు జింకా శివ, పంచాయతీ సెక్రటరీ లక్ష్మీ నరసయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేష్, వీఆర్వో గౌస్, రజిని సచివాలయ సిబ్బంది, తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు. రాష్ట్రంలో వంద రోజుల పాలనపై ప్రజలు మెచ్చిన కొన్ని కార్యక్రమాలను స్పెషల్ ఆఫీసర్ తెలిపారు.

## ఆధార్, రేషన్ ఏ పత్రాలు లేని గిరిపుత్రులు

**సిద్దవటం, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:**



సిద్దవటం మండలం పెద్దపల్లి ఎస్టీ కాలనీ బొగ్గిడివారిపల్లి గ్రామ పంచాయతీలోని దుర్గమ్మ కాలనీ నేకనాపురం గ్రామ పంచాయతీ సమీప ప్రాంతాల్లో ఇటుక బట్టీలు వేసి జీవనం కొనసాగించే షెడ్యూలు తెగులకు చెందిన గిరి పుత్రులు ప్రపంచం దృష్టిలో ఉన్నా లేనట్లేనని చెప్పవచ్చు. గిరి పుత్రులు అవగాహన లోపంతో ఆధార్, రేషన్, బ్యాంక్ ఖాతా వంటి ఆధారాలకు ఆమడ దూరంలో ఉన్నారు. సంబంధిత ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకుపోయినా పట్టించుకోకపోవడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందక దుర్భర పరిస్థితి ఎదుర్కొంటున్నారు. బడిలో పిల్లలు చదువుకోవాలంటే తప్పనిసరిగా ఆధార్ కార్డు ఉండాలన్న ప్రభుత్వ నిబంధన ఉండడంతో పిల్లలు చదువుకునే పరిస్థితి లేదు. రేషన్ షాపులలో నిత్యావసర వస్తువులు తల్లికి వందనం, పెళ్లికానుక, గ్యాస్ కనెక్షన్, ఉచిత గ్యాస్ సిలిండర్ తదితర ప్రభుత్వ పథకాలకు దూరమయ్యామని తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో మొక్కలు నాటిన సర్పంచ్

**సిద్దవటం, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన సిద్దవటంలో స్వచ్ఛతాహి సేవా 2024 కార్యక్రమంలో భాగంగా 4వ రోజు శుక్రవారం సిద్దవటం గ్రామ పంచాయతీ పరిధిలో ప్లాంటేషన్ డ్రైన్స్‌లో భాగంగా సిద్దవటం గ్రామ సర్పంచ్ ప్రతినిధి భవనాసి ఓబులయ్య మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాలు పచ్చదనంగా ఉండే విధంగా స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం గ్రామ గ్రామాన పంచాయతీలు అభివృద్ధి చెందే విధంగా కార్యక్రమాలు చేపట్టడం పల్లె ప్రాంతాల అభివృద్ధికి నాంది పలుకుతోందని కాలుష్య నివారణకు మొక్కలు పెంచడం మనందరి బాధ్యతన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి

**దువ్వూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 100రోజులు అయినందున ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మండల ప్రత్యేక అధికారి షేక్ ఇమ్రాన్ అన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఎంకుపల్లె గ్రామ పంచాయతీలో ప్రజలకు ప్రభుత్వ పథకాలను గురించి వివరించారు. ఈ సంధర్భంగా మండల ప్రత్యేకాధికారి మాట్లాడుతూ అవ్వా, తాతలకు 4వేలు, దివ్యాంగులకు 6వేలు, అన్నా క్యాంటీన్, మెగా డీఎస్సీ, వరదల్లో ఉన్న రాష్ట్ర ప్రజలను కాపాడారని వివరించారు. ఈ 100రోజుల పరిపాలనను ప్రజల్లో ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శివప్రసాద్, మండల టీడీపీ కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, సుబ్బరాయుడు, నాగభూషనం తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటాం

**గోపవరం, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :**

జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు శు క్రవారం రూరల సీఐ నాగభూషణ్, ఎస్ఐ శ్రీకాంత్‌ను మడకలవారిపల్లె సమీపంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ఆర్‌సీ, హెల్మెట్ లేని వాహనదారులకు సీఐ నాగభూషణ్ పలు రకాల సూచనలు ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకుని వాహనాలు నడపాలని, మద్యం సేవించి , మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, అతివేగం ప్రమాదకరమని, వాహనాలు తోలే ప్రతిఒక్కరూ వేగం తగ్గించి నిదానంగా నడపాలని మద్యం సేవించి వాహనాలు నడిపితే వారికి జరిమానా విధించి కేసు నమోదు చేస్తామని కావున వాహనదారులు ప్రతి ఒక్కరూ పోలీసు నిబంధనలు పాటించాలని పలు రకాల సూచనలు ఇచ్చారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**ఖాజీపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**

ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ పట్టుకున్నట్లు సీఐ మోహన్ తెలిపారు. మండల పరిధిలో ఇసుకను అక్రమంగా తరలిస్తే ఎంతటి వారైన కఠిన చర్యలు తప్పవని ఖాజీపేట సీఐ హెచ్చరించారు. శుక్రవారం ట్రాక్టర్ ద్వారా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నామని సీఐ తెలిపారు. ట్రాక్టర్ యజమాని దగ్గర సరైన ఆధారాలు లేకపోవడంతో కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

## స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా చెట్లు నాటే కార్యక్రమం

**ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**

స్థానిక ప్రొద్దుటూరులోని రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ-2024 కార్యక్రమంలో భాగంగా చెట్లు నాటే కార్యక్రమాన్ని కళాశాల ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ తరుణ్ ఇంద్ర శేఖర్, ప్రిన్సిపల్ టి.చంద్రశేఖర్ రెడ్డి, ఇన్చార్జి ప్రిన్సిపల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్.వెంకటేశ్వర రెడ్డి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు తెలుసుకున్న టీడీపీ సమన్వయకర్త రితేష్

**బద్వేలు అర్బన్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :**



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు అయిన సందర్భంగా కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రబుత్వం ఏర్పడి వంద రోజులు పాలనలో తీసుకున్న నిర్ణయాలు, సాగిన పాలన పై ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంపై శుక్రవారం మున్సిపాలిటీలోని పలు వార్డులలో టీడీపీ సమన్వయకర్త రితేష్ పలువురు కార్యకర్తలతో కలిసి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు 100 రోజులలపే హామీలు కొంతమేర అమలు చేశారన్నారు. ముఖ్యంగా ప్రతి పేదవాడు కడుపునిండా భోజనం రోజుకు మూడు పూట్ల తినేలా అన్న క్యాంటిన్ ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రితోనే సాధ్యమన్నారు. బద్వేలు మున్సిపాలిటీ అభివృద్దే ధ్యేయంగా కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో 9,10,11 వార్డులలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వాకమళ్ల నరసింహారెడ్డి, పట్టణ అధ్యక్షులు వెంగళరెడ్డి, మిత్తికాయలరమణ, కడప జిల్లా వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీ కనమర్లపూటి ప్రసాద్, సీనియర్ న్యాయవాది పీవీఎన్ ప్రసాద్, దద్దం వెంకటేశ్వర్లు, రాగిమాను ప్రతాప్‌కుమార్, షేక్ మహబూబ్‌బాష, మస్తాన్‌బాబు, చిన్ని సుబ్బారావు, జనసేన మురళి, పీఆర్‌పీ వెంకటసుబ్బయ్య, శేఖర్‌రెడ్డి, హనుమంతురాజ, పెరుగువెంకటయ్య, దద్దం నాగార్జున, కాలువపల్లె సర్పంచ్ , కొంకులరవి, సింగంశెట్టి వెంకటసుబ్బయ్య, కొర్రపాటి సురేంద్ర, బాసికాల శ్రీను, లకిడి విజయ్‌తో పాటు పలువురు టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన టీడీపీ నాయకులు

**బద్వేలు అర్బన్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :**



మున్సిపల్ కమిషనర్ వాకమళ్ల నరసింహారెడ్డిని శుక్రవారం టీడీపీ కడపజిల్లా వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీ, మాజీ మార్కెట్‌యార్డువైస్ ఛైర్మన్ కనమర్లపూటి ప్రసాద్, మస్తాన్‌బాబు, శివయ్య స్వామి, లకిడివిజయభాస్కర్, ఉప్పలపాటి వెంకటసుబ్బయ్య, అంకిరెడ్డిపల్లె శేఖర్‌రెడ్డితోపాటు పలువురు మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క, స్వీట్ బాక్స్ అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా కనమర్లపూటి ప్రసాద్ మాట్లాడతూ మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ప్రజలకు మెరుగైన పరిపాలన అందించాలని కోరారు. మున్సిపాలిటీలో డ్రైనేజీ నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు.

## పేరు మార్పు

చల్లా నదిఆ (పాతపేరు) భర్త సి.శశికుమార్, ఇంటి అడ్రస్: కె.కె.వడ్డిపల్లికాలని (గ్రా), తుమ్మచెట్లపల్లి, (పోస్ట్) చిట్వేలి మం. అన్నమయ్య జిల్లా. ఏపి, చల్లా నదియా (కొత్తపేరు) నేటి నుండి కొత్తపేరు అందరూ గమనించగలరు. నా పాస్‌పోర్టు నెం. K0671916.

## జాతీయస్థాయి త్రోబాల్‌లో శ్రీవేద విద్యార్థుల ప్రతిభ

మదనపల్లె, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :



జాతీయ స్థాయిలో జరిగిన త్రోబాల్ పోటీల్లో శ్రీవేద పాఠశాల విద్యార్థులు గెలుపొంది విశేష ప్రతిభ కనపరిచారు. ఇటీవల గుంటూరులో స్టీమ్ స్కూల్‌లో జరిగిన ఆంధ్రా, తెలంగాణ సిఎస్ఈ రీజనల్ గేమ్స్ అండ్‌స్పోర్ట్స్ 2024కు సంబంధించి జరిగిన త్రోబాల్ పోటీల్లో శ్రీవేద పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనపరచిన ముగ్గురు విద్యార్థులు జాతీయ జట్టుకు ఎంపిక చేశారు. పదవ తరగతికి చెందిన లాక్షన్య, 9వ తరగతికి చెందిన నాగఅబిగ్న, దనవర్షణిలు జాతీయ జట్టుకు ఎంపికయ్యారు. వీరు నవంబర్ 8,9వ తేదీల్లో తమిళనాడులోని త్రిపురలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ ఉపేంద్రరెడ్డి, కరస్పాండెంట్ లక్ష్మీనారాయణరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

## పచ్చదనం-పరిశుభ్రతకు పెద్దపీట

మదనపల్లె, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :



గ్రామంలో పచ్చదనం పరిశుభ్రతకు పెద్దపీట వేయనున్నట్లు కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి తెలిపారు. శుక్రవారం స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా పంచాయితీ పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజూ గ్రామంలో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా మొక్కలు విరివిగా నాటి పర్యావరణాన్ని పరిరక్షించడం జరుగుతుందన్నారు. పారిశుధ్య నిర్వహణకు కూడా ప్రత్యేక చర్యలు చేపడుతామన్నారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి షబానా, బోయపాటి మధు, వార్డు సభ్యులు నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు బజార్‌ను పరిశీలించిన జాయింట్ కలెక్టర్

మదనపల్లె, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :



పట్టణంలోని వారపుసంత వద్ద ఉన్న రైతు బజార్‌ను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పరిశీలించారు. శుక్రవారం ఆయన పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి రైతు బజార్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. త్వరలో రైతుబజార్‌లో ఏర్పాటు చేయనున్న వ్యాపారస్తుల స్టాల్స్ ఎలా ఏర్పాటు చేయాలి, సౌకర్యాలపై మున్సిపల్ కమీషనర్ ప్రమీలను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం బైపాస్‌రోడ్డులోని తట్టివారిపల్లె వద్ద రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోతున్న బాధితులతో మాట్లాడారు. పరిహారం గురించి బాధితులు జాయింట్‌కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. జేసి వెంట సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్, తహశీల్దార్ ఖాజాబి, రోడ్డు విస్తరణ అధికారులు, మున్సిపల్ ఏఈ స్నేహప్రియ, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## 25గ్రామాల్లో స్వచ్ఛత హి సేవ : ఎంపిడిఓ

మదనపల్లె, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :



రూరల్ మండలంలోని 25 గ్రామ పంచాయితీల్లో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం చేపట్టినట్లు ఎండిఓ భానుప్రసాద్ తెలిపారు. శుక్రవారం తట్టివారి పల్లె, పోతబోలు, కురవంక గ్రామ పంచాయితీల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 2వరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో భాగంగా ప్రతిరోజూ పచ్చదనం పరిశుభ్రతపై ప్రతి గ్రామంలో చేపడుతున్నామని తెలిపారు. సఫాయిమిత్ర సురక్షలో భాగంగా తట్టివారిపల్లె పంచాయితీ నందు పారిశుద్ధ్య కార్మికులకు ఆయుష్మాన్ భారత్ కింద హెల్త్‌కార్డులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు, స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని విధిగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పోతబోలు సర్పంచ్ ఈశ్వరయ్య, తట్టివారిపల్లె సర్పంచ్ దీప వేమారెడ్డి, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీవారి చిత్రపటానికి పాలాభిషేకం

మదనపల్లె, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :



తిరుమల ప్రసాదంలో జరిగిన అవకతవకలకు నిరసనగా శుక్రవారం చిత్తూరు బస్టాండులో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కంచర్ల చింటూ ఆధ్వర్యంలో శ్రీవారి చిత్రపటానికి పసుపునీటితో శుద్ధిచేసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చింటూ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం తయారీలో జరిగిన అవకతవకల గురించి వెలికితీయడం జరిగిందన్నారు. ప్రసాదం తయారీలో బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం వేంకటేశ్వరస్వామి చిత్రపటానికి పూలహారం వేసి ప్రార్థనలు జరిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాటకొండ మధుబాబు, సహజీవన్‌బాబు, వెంకటస్వామి, గంగాధర్, రవి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మంచి ప్రభుత్వంపై నేటినుంచి ప్రజాదర్బార్ : ఎమ్మెల్యే

మదనపల్లె, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :



ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వందరోజులు పూర్తియిన సందర్భంగా నేటి నుంచి నియోజకవర్గంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టిన రోజు నుంచి ప్రజలు సుఖసంతోషాలతో ఉంటున్నారన్నారు. ఈ నేపథ్యంలో భాగంగా ప్రజాదర్బార్ వేదిక నిర్వహించి వైసిపి ఆగడాల వల్ల నష్టపోయిన ప్రజలకు మంచి చేయడం జరుగుతుందన్నారు. తొలుత శనివారం పట్టణంలోని మాలిక్ పంక్షన్‌హాలు, 23న రూరల్ మండలంలోని పోతబోలు, 24న నిమ్మనపల్లె, 25న రామసముద్రంలోని నడింపల్లి, 26న సిటిఎం గ్రామాల్లో ఆరు రోజులు పాటు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమీల, నాయకులు సుధాకర్, సంఘం శీనా, పఠాన్ ఖాదర్‌ఖాన్, జేసిబి మధు, శివ, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐని కలిసిన బిజెపి నాయకులు

రామసముద్రం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :



ఎస్ఐ వెంకటసుబ్బయ్యను శుక్రవారం బిజెపి మండల నాయకులు కలిసి దుశ్శాలువతో సత్కరించారు. ఎస్ఐ దృష్టికి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఇంజమ్ ఆనంద్, జిల్లా ఉపాధ్యక్షులు క్రిష్ణమూర్తి, నెల్లూరు జిల్లా యువమోర్చా అధ్యక్షులు శ్రీనివాస, శేఖర్, మంజునాథ్‌లు పాల్గొన్నారు.

## నిమ్మనపల్లెలో స్వచ్ఛత హి కార్యక్రమం

నిమ్మనపల్లె, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :



మండల కేంద్రమైన నిమ్మనపల్లెలోని మెయిన్‌రోడ్డులో అవెన్యూ ప్లాంటేషన్‌లో మొక్కలు నాటే కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రమేష్‌బాబు, ఈఓఆర్‌డి చలపతిరావు, ఏపిఓ రమేష్, ఏపిఎం రజనీకుమారి, క్షేత్రసహాయకులు శంకరయ్య, గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## 100 రోజుల ప్రగతి పై సమీక్షలు

రైల్వేకోడూరు,సెప్టెంబర్ 20,ప్రభాతవార్త:



రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఈ నెల 21 నుండి 26 వరకు ఉమ్మడి ప్రభుత్వం పాలన వందరోజుల పాలనపై సమీక్ష సమావేశాలను నిర్వహిస్తున్నామని వాటి ద్వారా ప్రజా సమస్యలను తెలుసుకోవచ్చని ఆయా గ్రామాల ప్రజలు ఈ సమావేశాలకు పాల్గొని వారి వారి సమస్యలను సూచనలను తెలియజేయవచ్చని రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 21 నుండి 26 వరకు నియోజకవర్గ ఐదు మండలాలలో ఈ కార్యక్రమాల్లో నిర్వహిస్తామని వీటి ద్వారా ఎంతో ప్రగతి పై అవగాహన కలిగి ఉండవచ్చని ఆయన తెలియజేశారు. 100 రోజుల పాలనలో ప్రజలకు ఇష్ట పూర్వకమైన అభిప్రాయాలను తెలియజేయవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి, సంబంధిత అధికారులు ఉమ్మడి పార్టీ నాయకులు పాల్గొంటారని ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తెలిపారు.

## మొక్కల పెంపకంలో అందరి బాధ్యత అవసరం

రైల్వేకోడూరు,సెప్టెంబర్ 20,ప్రభాతవార్త:



సమాజంలో ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలను పెంచేందుకు బాధ్యతలు తీసుకోవాలని అన్నమయ్య జిల్లా ఉపాధి పీడీ మద్దిలేటి అన్నారు. శుక్రవారం రైల్వేకోడూరు మండలంలోని కొత్త కోడూరు సచివాలయ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమానికి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్యావరణంలో మొక్కల పెంపకం అత్యంత కీలకమని రానున్న కాలంలో మొక్కలే ప్రాణదారమపి వీటి పై సమాజంలోని ప్రతి ఒక్కరూ అవగాహనతో మొక్కలను పెంచాలని పిడి మద్దిలేటి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బి చంగల్ రాయుడు. హేమ్ రాజ్ నవీన్ సర్పంచి శివయ్య రాజంపేట ఏపి డి ప్రతాప్. ఎంపీడీవో జాషువా ఏపీవో ఉమామహేశ్వరరావు ఈవో ప్రసాదరావు సాయి ఆచారి రామకృష్ణ సురేష్ మాజీ జడ్పిటిసి రాజేశ్వరి ప్రజలు పాల్గొన్నారు.

## గిరిజనలకు విద్య ప్రాణాధారం

రైల్వేకోడూరు,సెప్టెంబర్ 20,ప్రభాతవార్త:



బాల్య దశ నుంచే గిరిజనులు విద్యతోనే ప్రామాణిక దశ ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని రాష్ట్ర ఎస్టి కమిటీ సభ్యులు ఒడిద్య సోమ శంకర్ అన్నారు. శుక్రవారం రైల్వేకోడూరు మండలంలోని అనంతరాజుపేట పంచాయతీ మినీ గురుకుల పాఠశాలలో విద్యార్థులు పడుతున్న కష్టాలు తెలిసినాయని అందుకోసమే పాఠశాలను పరిశీలనకు వచ్చినట్లు సోమశంకర్ పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ వాళ్ల ఏర్పాటు చేస్తున్న విద్యా అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని మరియు విద్యార్థులను పూర్తిస్థాయిలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. చక్కటి వసతులు ఉన్న ఈ పాఠశాల నందు విద్యార్థులు చక్కగా చదివి ఉన్నత స్థాయికి ఎదగవచ్చని అంతర్జాతీయ స్థాయిలో విద్య ద్వారా పై స్థాయికి చేరవచ్చు అని ఆయన సూచించారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ తదితర తక్కువ జాతి వారికి ప్రభుత్వం చక్కటి విద్యా అవకాశాలను ఏర్పాటు చేశారని వాటిని సద్వినియోగం చేసుకోవాలని బాధ్యత మీపై ఉన్నదని ఆయన బాలికలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తాసిల్దార్ రెడ్డి ప్రసాద్ ,ఆర్ఐ రాజ శేఖర్ జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ, సర్పంచి మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కేశాపురం గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం

చిన్నమండెం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :



స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎంపిడిఓ దివ్య ఆధ్వర్యంలో కేశాపురం గ్రామంలో ఏక్ పెడ మా కే నామ్ క్యాంపెయిన్ జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. చెట్లు పెంచడం వలన వున్న ప్రయోజనాలను వివరించారు. అనంతరం పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ మాధవి, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## గంగమ్మ హుండీ ఆదాయం 1,65,085 రూపాయలు

లక్కిరెడ్డిపల్లె,సెప్టెంబర్ 20,ప్రభాతవార్త:



అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ తల్లి టీవీ హుండీ ఆదాయం 1,65,085 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహన అధికారి మారుతి ప్రసాదు తెలిపారు. దేవాదయ, ధర్మాదయ శాఖ ఇన్స్పెక్టర్ జనార్దన్ ఆధ్యక్షతన శుక్రవారం హుండీ లెక్కింపు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ హుండీ ఆదాయం రెండు నెలలకు సంబంధించిన హుండీ ఆదాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్మేనురికినాటి రెడ్డయ్య,జేఆర్ మధుసూధన్రెడ్డి, మార్కొండయ్య రమ్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు మానవళి మనగడకు మూలాదరం

లక్కిరెడ్డిపల్లె,సెప్టెంబర్ 20,ప్రభాతవార్త:



మొక్కలు మానవాళి మనుగడకు మూలాధారమని ఎంపిడిడిఓ వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడం వలన వాతావరణ కాలుష్యాన్ని నివారిస్తుందని ప్రతి ఒక్కరు ఇంటి పెరటిలో రహదారుల ఇరుపక్కల మొక్కలు నాటాలన్నారు, పాఠశాలలు అంగన్వాడి సెంటర్లలో మొక్కలు నాటాలన్నారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడలన్నారు. ప్రభుత్వ స్థలాలల్లో కార్యాలయాలల్లో మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ హెచ్ఎం వెంకటేశ్వరులు, మద్దిరేవుల సర్పంచు చంద్రమ్మ, పంచాయతీ కార్యదర్శిలు,మద్దిరేవలు సర్పంచు చంద్రమ్మ,పంచాయతీ కార్యదర్శులు సుదర్శన్ రెడ్డి,రజినీష్ రెడ్డి పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న వేతనాలు తక్షణమే చెల్లించాలి

పీలేరు, సెప్టెంబరు 20 ప్రభాతవార్తః




ఝరికోన ప్రాజెక్టు వాటర్ సప్లయి కార్మికులకు 2023 నవంబరు నుంచ నేటి వరకు జీతాలు చెల్లించలేదని జీతాలు చెల్లించని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి టీఎల్ వెంకటేష్, నరసింహులు డిమాండు చేశారు. ఝరికోన ప్రాజెక్టు వాటర్ సప్లయి కార్మికులు జీతాలు చెల్లించాలంటూ శుక్రవారం డీఈ కార్యాలయం వద్ద దర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 12 సంవత్సరాలుగా ఝరికోన ప్రాజెక్టు పరిదిలో వాటర్ సప్లయి కార్మికులు 40 మంది పనిచేస్తున్నారని వారికి చెల్లించాల్సిన వేతనాలు నెల నెల సక్రమంగా చెల్లించకుండా నిర్లక్ష్య దోరణి అవలంభిస్తున్న కాంట్రాక్టర్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కార్మికులకు రావాల్సిన జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండు చేశారు. ప్రతినెల కార్మికులు బ్యాంకు ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు పద్ధతిని రద్దుచేసి కార్మికులను ఆప్కాస్‌లో చేర్చాలని గుర్తింపు కార్డులు ఇవ్వాలని పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.21వేలు ఇవ్వాలని డిమాండు చేశా రు. కార్మికులకు ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండు చేశా రు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి నరసింహులు, కార్మికులు గుర్రప్ప, ఆనంద కుమార్, రామాంజులు, రవి, నాగరాజు, మురళి, శివ, భరత్‌రెడ్డి, సుదాకర్, భాస్కర్‌రెడ్డి, గురునాధ తదితరులు పాల్గొన్నారు.

## దేవుడిని కూడా రాజకీయాలకు వాడుకునే దుర్మార్గమైన మనస్తత్వం చంద్రబాబుది

పులివెందుల రూరల్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త ః



దేవుడిని కూడా రాజకీయాలకు వాడుకునే దుర్మార్గమైన మనస్తత్వం గల ఏకైక వ్యక్తి చంద్రబాబునాయుడే అని పులివెందుల మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, పట్టణ కన్వీనరు హాల్ గంగాధర్‌రెడ్డి, వైకాపా నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం పులివెందులలో వారు విలేకర్లతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 100రోజుల పాలన పూర్తయిన సందర్భంగా ఎక్కడ ప్రజలు నిలదీస్తారోనన్న భయంతో కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వెంకన్న లడ్డూ తయారీలో ఉపయోగించే నెయ్యిపై ఓ కట్టుకథను తెరపైకి తెచ్చారన్నారు. నెయ్యిలో జంతువుల కొవ్వు ఉపయోగించారన్నది దుర్మార్గమైన పని అని, ఇలాంటి పనిని ఎవరైనా చేయగలరా అని వారు ప్రశ్నించారు. ఒక సీఎం ఇలా అపద్ధాలు ఆడడం ధర్మమేనా అని వారు అన్నారు. భక్తుల మనోభావాలతో ఆడుకోవడం తగదన్నారు. ప్రతి ఆరునెలలకు ఒకసారి నెయ్యి సరఫరా కోసం టెండర్లు పిలుస్తారన్నారు. నెయ్యి నాణ్యత నిర్ధారణ పరీక్షను ఎవరూ మార్చలేరన్నారు. దశాబ్దాలుగా జరుగుతున్న పద్ధతుల్లోనే తిరుమలలో లడ్డూ తయారీ జరుగుతోందని, పులివెందుల వైకాపా నాయకులు భగవంతుడిపై నమ్మకంతో తెలిపారు. 100 రోజుల పాలనలో ఏ ఒక్క ఎమ్మెల్యే కూడా ప్రజల ముందు తిరగలేదని, ఎన్నికల ముందు చెప్పిన సూపర్‌సిక్స్ పథకాల అమలుపై ప్రజలు నిలదీస్తారని, దేవుడిపై డైవర్షన్ రాజకీయాలు మానుకుని ఇకనైనా పథకాలు ఎప్పుడు అమలు చేస్తారో ప్రజలకు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ ఇన్‌ఛార్జి పార్నపల్లె కిషోర్, కౌన్సిలరు రమణ, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ సాకారానికి ప్రతి ఒక్కరు నడుం బిగించాలి

పులివెందుల రూరల్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త ః



పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకుంటూ స్వచ్ఛభారత్ సాకారానికి ప్రతి ఒక్కరు నడుం బిగించాలని జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య అరుణ కాంతి అన్నారు. పులివెందులలోని కళాశాలలో స్వభావ స్వచ్ఛత సంస్కార స్వచ్ఛత ప్రచార ఉద్యమం అక్టోబరు 2వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం కళాశాల ఆవరణలో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. పచ్చదనం పెంపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. స్వచ్ఛభారత్ నిర్వహణ అధికారిణి ప్రొఫెసర్ శేషమహేశ్వరమ్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంచి ప్రభుత్వం కాదు.. ముంచే ప్రభుత్వం

వేంపల్లె, సెప్టెంబరు 20, ప్రభాతవార్త ః



చంద్రబాబు ప్రభుత్వం మంచి ప్రభుత్వం కాదని, ప్రజలను ముంచే ప్రభుత్వం అని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. వేంపల్లెలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100రోజులైందని, తమ ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని ఎన్డీఏ కూటమి నాయకులు సొంత డబ్బా వాయించుకోవడం హాస్యాస్పదం అన్నారు. ఎన్నికల్లో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చేందుకు సూపర్‌సిక్స్ హామీలు ప్రధాన కారణం అన్నారు. అయితే ఒక సామాజిక పెన్షన్ తప్ప మిగిలిన ఐదు హామీలు అమలు కావడం లేదన్నారు. పులివెందుల మెడికల్ కాలేజికి, ఎన్ఎంసి 50సీట్లు కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వం వద్దని చెప్పడం అసమర్థతకు పరాకాష్ట అన్నారు. గత వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్ప చేసిందని విమర్శించిన టీడీపీ, గడిచిన 100రోజుల్లో రూ.25వేల కోట్లు అప్పులు చేయడం విడ్డూరం అన్నారు. వట్టి మాటలు కట్టిపెట్టి గట్టి మేలు తలపెట్టవోయ్ అన్న సూక్తిని బాబు ప్రభుత్వం పాటించడం మంచిదని ఆయన హితవు పలికారు. లేదంటే జగన్ ప్రభుత్వానికి పట్టిన గతే చంద్రబాబు ప్రభుత్వానికి కూడా పడుతుందని తులసిరెడ్డి హెచ్చరించారు.

## వేంపల్లెలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడం సంతోషించదగ్గ విషయం

వేంపల్లె, సెప్టెంబరు 20, ప్రభాతవార్త ః



వేంపల్లెలో రాష్ట్రస్థాయి క్రీడాపోటీలు నిర్వహించడం సంతోషించదగ్గ విషయమని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి (బీటెక్ రవి) అన్నారు. వేంపల్లెలోని తలిశెట్టి సుబ్రహ్మణ్యం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 38వ రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ సబ్‌జూనియర్ బాలుర, బాలికల క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ ఈ ఆటస్థలంలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు క్రీడామంత్రి దృష్టికి తీసుకువెళ్తానని ఆయన అన్నారు. విద్యార్థులు చదువుకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వకుండా క్రీడలలో కూడా ఆధిక్యత సాధించాలని తెలిపారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను క్రీడారంగంలో ప్రోత్సహించాలని చెప్పారు. క్రీడల్లో పాల్గొనే విద్యార్థులకు భోజనం, వసతి సౌకర్యాలు కావాలంటే తన దృష్టికి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జయరామిరెడ్డి, టీడీపీ మండల కన్వీనరు రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టరు మహమ్మద్ షబ్బీర్, నిమ్మకాయల మహమ్మద్ దర్బార్, రజనీకాంత్‌రెడ్డి, గాలి హరి, సుష్మా, భాస్కర్, కృష్ణారెడ్డి, రెడ్డికిషోర్, బాలస్వామిరెడ్డి, మహమ్మద్, ఇనయతుల్లా, వేమకుమార్, దొంతు సుమన్, వీరభద్ర, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివమునెమ్మ, నారాయణమ్మ, ఫిజికల్ డైరెక్టరు రాజశేఖర్, భారతి, శేషారెడ్డి, యాసిన్, నరసింహారెడ్డి, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ప్రభుత్వంలో సంక్షేమానికి పెద్దపీట

వేంపల్లె, సెప్టెంబరు 20, ప్రభాతవార్త ః



చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో సంక్షేమానికి పెద్దపీట వేయనున్నట్లు పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100రోజులు పూర్తయిన సందర్భంగా పరిపాలన గురించి ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 100రోజుల తెదేపా పాలన గురించి అధికారులు, సచివాలయాల సిబ్బంది ప్రజలకు తెలియజేయాలని అన్నారు. సామాజిక పింఛన్ల పెంపు, అన్నక్యాంటిన్ల ప్రారంభం, మెగా డీఎస్సీ నోటిఫికేషన్, వరదల్లో నష్టపోయిన ప్రజలకు పరిహారం, తదితర వాటి గురించి వివరించారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివిజ సంపతి, దేవస్థాన మాజీ ఛైర్మన్ జి.వి.రమణ, పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డి, టీడీపీ నాయకులు సుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, మైసూరారెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వరద బాధితులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఔదార్యం

వేంపల్లె, సెప్టెంబరు 20, ప్రభాతవార్త ః



విజయవాడలోని వరద బాధితుల సహాయార్థం వేంపల్లె వైఎస్ఆర్ వివేకాంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఔదార్యం చూపినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు తెలిపారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల భాగస్వామ్యంతో 150కిలోల బియ్యం, దుస్తులు, రూ.28వేల నగదును సేకరించినట్లు తెలిపారు. ఈ నగదును సీఎం రిలీఫ్ ఫండ్‌కు పంపామని, మిగతా వస్తువులను యోగివేమన యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటరుకు అప్పగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నాగేంద్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఓబుళరెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలతో పరిసరాలు పరిశుభ్రత

కేవి.పల్లె, సెప్టెంబరు 20 ప్రభాతవార్తః



స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాల ద్వారా పరిసరాలను పరిశుభ్రతతో అంటువ్యాధులు సోకకుండా ఆరోగ్యంగా ఉంటారని ఎంపీడీఓ యాదవేంద్ర అన్నారు. శుక్రవారం మండలంలోని కెవి.పల్లె ఆదర్శ పాఠశాల, గోరంట్లపల్లె పంచాయతీ కార్యాలయం వద్ద మొక్కలు నాటడం జరిగింది. గ్రీన్ అంబాసిడర్లు పరిసరాలను పరిశుభ్రపరిచి చెత్తను తొలగించారు. ఈకార్యక్రమంలో సర్పంచిలు నాగలక్ష్మీ, కష్ణయ్య, విస్తరణాధికారి ఎస్. గఫూర్, ఎఓ శ్రావణి పంచాయతీ కార్యదర్శులు గీత, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం - ఎంపిడిఓ దివ్య




చిన్నమండెం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :
పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపిడిఓ దివ్య పేర్కొన్నారు. శుక్రవారం చిన్నమండెం మండలంలోని సచివాలయం-2 నందు ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన శుభ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రజదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ దివ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. గతంలో ఎవరూ చేయని విధంగా కేవలం 100 రోజుల కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తుందన్నారు. అనంతరం రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సోదరుడు, టిడిపి యువ నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా కేవలం వంద రోజుల కాలంలోనే ప్రజల సమస్యలు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల్లో సాధించిన విజయాలు, ప్రగతిని రాష్ట్ర ప్రజలకు తెలియజేసేందుకు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించడం జరుగుతుందన్నారు. గతంలో ఉద్యోగాలు లేక ఎంతో మంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితులు ఉన్నాయని, నేడు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం మెగా డిఎస్సీ ద్వారా 16,437 టీచర్ పోస్టులు భర్తీ చేసి నిరుద్యోగ సమస్యలను నివారించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద వివిధ కేటగిరీలకు చెందిన పెన్షన్‌లు లబ్దిదారులందరికీ ఇంటి వద్దనే ప్రతి నెల 1వ తేదీన వంద శాతం పెన్షన్ల పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. పెన్షన్‌లు ఒకేసారి వేయి రూపాయలు పెంచి 4000 ఇవ్వడం జరిగిందన్నారు. మొదటి నెల ఒక్కొక్కరికి 7000 చొప్పున ఒకేరోజు 65,18 లక్షల మందికి పెన్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఒకే రోజు 4,408 కోట్ల రూపాయలు పంపిణీ చేసి దేశంలోనే తిరుగులేని సంక్షేమ చరిత్రగా నిలిచిందన్నారు. ప్రతి నెల 1వ తేదీన ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం అన్నదాతలను ఆదుకోవడం వంటి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేద ప్రజలు ఎవరు ఆకలితో వస్తులు ఉండకూడదనే ముఖ్య ఉద్దేశంతో తిరిగి అన్న క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందన్నారు. దీంతో ప్రతి పేదవాడు మూడు పూటలా భోజనం చేసి సుఖ సంతోషాలతో జీవిస్తారన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో చిన్నమండెం మండలంలోని ప్రజలందరూ తమ సమస్యలను అర్జీ రూపంలో అందజేశారు. ఈ సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణాల తనిఖీ

చిన్నమండెం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :



మండలంలోని దేవగుడిపల్లె గ్రామం జల్లావాండ్లపల్లె సమీపంలోని మాండవ్యనది వద్దన వున్న మండెం లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో జరుగుతున్న ఆలయ పునఃనిర్మాణ పనులను శుక్రవారం జిల్లా టూరిజం శాఖాధికారి నాగభూషణం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.1కోటి 25 లక్షలతో జరుగుతున్న పనులు 30 శాతం జరిగాయన్నారు. అలాగే కొత్తపల్లె గ్రామంలో కోదండరామస్వామి గుడి నిర్మాణం పూర్తి కాగా, మల్లూరమ్మ ఆలయ ప్రహరిగోడ 60 శాతం పనులు జరిగినట్లు తెలిపారు. జిల్లాలో దేవాదాయశాఖ ఆధ్వర్యంలో 1663 దేవాలయాలు వున్నాయని, వాటికి 9767 ఎకరాల భూములు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దయాకర్‌రెడ్డి, సూపరింట్‌డెంట్ ఇంజనీర్, పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్ సి. విశ్వనాథ్, జిల్లా దేవాదాయశాఖ అధికారి పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

పులివెందుల, సెప్టెంబరు 20, ప్రభాతవార్త ః



రాష్ట్రంలో ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి (బీటెక్ రవి) అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100రోజులు పూర్తయిన సందర్భంగా శుక్రవారం సింహాద్రిపురం ఎంపీడీవో కార్యాలయ సభా భవనంలో ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై ప్రసంగించారు. ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు ఒకేసారి రూ.4వేలు, దివ్యాంగులకు రూ.6వేలు ప్రతినెలా 1వ తేదీనే ఇళ్ల వద్దనే అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. నిరుద్యోగ యువతకు 16437 ఉపాధ్యాయ నియామకాలకు మెగా డీఎస్సీకి చర్యలు తీసుకున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 175కు పైగా అన్నక్యాంటీన్లను ఏర్పాటు చేసి పేదవాడి నోటివెంట ఆకలి అనే మాట వినకుండా చేసిన ఘనత సీఎం చంద్రబాబునాయుడుదే అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు 1వ తేదీనే జీతాలు, ఇలా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వంద రోజులు పూర్తి చేసుకున్న మన మంచి ప్రభుత్వం

యర్రగుంట్ల, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేష్ నందు కూటమి ప్రభుత్వం ఏర్పడి 100రోజులు పూర్తయిన సందర్భంగా మన మంచి ప్రభుత్వం కార్యక్రమమును శుక్రవారం యర్రగుంట్ల మండలంలోని కోడూరు గ్రామ పంచాయతీ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు యర్రగుంట్ల మండల ప్రత్యేక అధికారి సురేష్ రెడ్డి, ఎంపీడీఓ భాగ్యలక్ష్మి, గ్రామ సర్పంచ్ వాసుదేవ రెడ్డి, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి జగదీశ్వరి పాల్గొన్నారు. వంద రోజుల తెలుగుదేశం పార్టీ పరిపాలన గురించి ప్రజలకు వివరించారు. చంద్రబాబు ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి గురించి తదితర కార్యక్రమాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ఉపాధి హామి సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ స్థాయి అధికారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## రైల్వే బ్రిడ్జి కింద ఏర్పడిన భారీ గుంతను పూడ్చండి

యర్రగుంట్ల, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:



ముద్దనూరు రోడ్ నుండి ఆర్టీపిపి, పోట్లదుర్తి (వయా సున్నపురాళ్ల పల్లి)కి వెళ్లే దారిలో రైల్వే అండర్ బ్రిడ్జి కింద ఏర్పడిన భారీ గుంతను వెంటనే పూడ్చివేయాలని ఏపీ కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస సుబ్బిరెడ్డి రైల్వే అధికారులకు విజ్ఞప్తి చేశారు. చిన్న పాటి వర్షము పడినపుడు వాన నీరు బ్రిడ్జి కింద భారీగా నిలుస్తుందని అపుడు గుంత ఉందని తెలియక వాహణదారులు ప్రమాదానికి గురి అవుతున్నారు. నిత్యం వందలాది మంది కార్మికులు ఆర్టీపిపికి విధి నిర్వహణ కోసం వచ్చి వెళ్తుంటారని, అలాగే పులివెందుల, ముద్దనూరు తదితర ప్రాంతాల ప్రజలు వివిధ పనుల కోసం ప్రొద్దుటూరు వెళ్లడానికి ఈ దారిని వినియోగించుకుంటున్నందున వందలాది వాహణాలతో నిత్యం రద్దీగా ఉండే దారిలో భారీ గుంత పడటంతో చాలా అసౌకర్యంగా ఉందన్నారు. ఏదైనా ప్రమాదం జరగకముందే రైల్వే అధికారులు స్పందించి మరమ్మత్తులు చేయాలని కోరుతున్నారు.

## మానవత్వం చాటిన యర్రగుంట్ల పోలీస్

యర్రగుంట్ల, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:



యర్రగుంట్ల రైల్వేస్టేషన్ దగ్గర శుక్రవారం నాడు ఒక అనాథ వృద్ధుడు ఆకలితో ఇబ్బంది పడుతున్న అతన్ని చూసి, వృద్ధుని వివరాలు తెలుసుకొని, తనకూ ఎవరూ లేరని ఆ వృద్ధుడు తెలపడంతో హెడ్ కానిస్టేబుల్ గోపాల్, కానిస్టేబుల్ చంద్ర తిప్పలూరు గ్రామంలో ఉన్న ఎద్దుల పెద్ద శేశమ్మ అనాథ ఆశ్రమానికి తరలించారు.

## ఆంధ్రప్రదేష్ అంటే తలెత్తుకొనేలా చంద్రబాబు పాలన

రాజంపేట అర్బన్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:



రాష్ట్రంలో అరాచక పాలన తొలగిపోయి అభివృద్ధి, సంక్షేమ పాలనతో ఆంధ్రప్రదేష్ అంటే అందరూ తలెత్తుకొనేలా చంద్రబాబు పాలన ఉందని టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్ రాజు అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి అయిన సంధర్భంగా చంద్రబాబు నాయకత్వంలో సంక్షేమానికి ప్రజలందరికి సంక్షేమం అందించే విషయంలో "వంద" నాలు తెలియజేస్తున్నా మని అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పాలన అంటే ప్రజలపై భారాలు మోపకుండా వారికి సంక్షేమం అందిస్తూ ప్రతి కుటుంబం యొక్క బాధ్యతను ప్రభుత్వ బాధ్యతగా తీసుకొని పాలన చేయడమేనని టిడిపి అధినేత చంద్రబాబు భావిస్తారన్నారు. ప్రస్తుతం ఆంధ్రరాష్ట్రంలో అలాంటి పాలనే కొనసాగుతుందని భవిష్యత్తులో కూడ ఆంధ్ర రాష్ట్రం ప్రపంచ పటంలో నిలవబోతుందని అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. చంద్రబాబు నాయకత్వంలోని ఎనీఏ కూటమి ప్రభుత్వం ప్రది పేదవాడికి సంక్షేమాలు అందజేస్తూ, ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మహిళలకు పెద్దపీట వేస్తూ అన్ని విధాల వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా 100రోజుల పాలనలో ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. అతి త్వరలోనే ఆంధ్రప్రదేష్‌లో మొదలయ్యే సంక్షేమ ఫలితాలను దేశం మొత్తం అనుసరించేలా పాలన ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రమణ్యం నాయుడు, సిద్ధవటం, వీరబల్లి మండల పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, భానుగోపాల్ రాజు, మాజీ కల్లుగీత ఆర్థిక సహకార సంస్థ రాష్ట్ర డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య, బిజెపి నాయకులు చమర్తి మహేష్ రాజు, వినోద్‌కుమార్ రాజు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సమ్మెట శివప్రసాద్, మాజీ జడ్పీటీసీ చలమయ్య యాదవ్, మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ నాయుడు, భాకరాపేట సర్పంచ్ ప్రతాప్, భాకరపేట ఎంపీటీసీ శ్రీనివాసులు నాయుడు, వీరబల్లి అమరేశ్వర రాజు, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వూరు సుబ్రమణ్యం నాయుడు, మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ రాజు, జీ.వి సుబ్బరాజు, నియోజకవర్గ వ్యాప్తంగా ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం-పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

యర్రగుంట్ల, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:



యర్రగుంట్ల జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల క్రీడా స్థల ప్రహరీ చుట్టూ మోక్కలు నాటే కార్యక్రమాన్ని జనసేన జమ్మలమడుగు నియోజకవర్గ కో ఆర్డినేటర్ దేరంగుల జగదీష్, ఎంఈఓ శివప్రసాద్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసుంధరదేవి ప్రారంభించారు. దేరంగుల జగదీష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు పర్యావరణ శాఖ మంత్రి వర్యులు పవన్‌కళ్యాణ్ పిలుపుమేరకు దేశీయ మొక్కలు అయినటువంటి వేప, నేరేడు, జామ, ఉసిరి, చింత మొక్కలను నాటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయురాలు మంజుల, సైన్స్ ఉపాధ్యాయురాలు శశికళ, రిటైర్డ్ డి.టి వై.ప్రసాద్, జనసేన నాయకులు ధీరజ్, పవన్ కళ్యాణ్, సురేంద్ర, విధ్యార్థులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం..

రామాపురం, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:



మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుకోవడంలో మన బాధ్యతగా ఉందాం అనినీలకంఠరావుపేట ఉప సర్పంచ్ మండల టీడీపీ మైనార్టీ నాయకుడు మహబూబ్ పేర్కొన్నారు. స్వచ్ఛత ఎసేవా కార్యక్రమంలో భాగంగా నీలకంఠరావుపేట సచివాలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని మనం కాపాడుకుంటే మానవాళి మనుగడ క్షేమంగా ఉంటుందన్నారు. ప్రతి రైతు తమ పొలాల గట్లపై ఇంటి పెరట్లో మొక్కలు పెంచాలన్నారు. పాఠశాల చుట్టుపక్కల ఉన్న చెత్తను జేసీబీతో తొలగించి గ్రామాన్ని స్వచ్ఛ నీలకంఠరావుపేట గ్రామంగా మండలంలో ఆదర్శప్రాయంగా ఉంచుతామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజాతమ్మ, పీడీ నరేంద్రకుమార్‌రెడ్డి, సచివాలయ కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, టీడీపీ నాయకులు పెంచల్‌రెడ్డి, నియాజ్‌బాషా, వల్లీ, హర్షద్, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొటాలలో ఇది మంచి ప్రభుత్వం సభను జయప్రదం చేయండి

తంబళ్లపల్లె, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలోని కొటాల పాఠశాల ఆవరణలో శనివారం జరిగే ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంపీడీవో సురేంద్రనాథ్ అధికారులకు హుకుం జారీ చేశారు. ఈ కార్యక్రమానికి తంబళ్లపల్లె టీడీపీ ఇన్‌ఛార్జి దాసరిపల్లి జయచంద్రా రెడ్డి హాజరవుతారని మండలంలోని అన్ని శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు తమ అభివృద్ధి నివేదికలతో కచ్చితంగా హాజరు కావాలని ఆదేశించారు. అదే విధంగా ప్రజా దర్బార్ జరుగుతుందని స్థానిక సచివాలయ సిబ్బంది ప్రతి గ్రామం నుంచి ప్రజలను దండోరా ద్వారా గ్రామసభకు రప్పించి వారి సమస్యలను గుర్తించి పరిష్కారానికి స్థానిక అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఈఓఆర్డీ దిలీప్‌కుమార్ నాయక్, ఏవో ఆనంద్‌కుమార్, కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు నరసింహులు, వివేకానంద, మండలంలోని కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం

కలికిరి, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:



గ్రామంల్లో ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదామని మర్రికుంటపల్లె పంచాయతీ సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశాల మేరకు స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా మర్రికుంటపల్లె సచివాలయం ముందు సర్పంచ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ విధిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టారు. గ్రామాల ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని అంటురోగాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శులు గాయత్రీ, జనీఫారాణి, సచివాలయ సిబ్బంది, వార్డు మెంబర్లు శంకరయ్య, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## మూగజీవాల దాహం తీర్చిన సర్పంచ్

కలికిరి, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:
మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీలో ప్రజల మంచినీటి సమస్యలు పరిష్కరించడంలోనే కాకుండా గ్రామంలోని మూగ జీవాల దాహార్తిని తీర్చేందుకు స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ చర్యలు చేపట్టారు. తమ గొర్రెలు, పశువులకు మంచినీరు లేక ఇబ్బందులు పడుతున్నామని సర్పంచ్ దృష్టికి తెచ్చారు. దీంతో స్పందించిన రెడ్డిరామ్ బోడిరెడ్డిగారిపల్లెలోని గుంటలో ట్యాంకర్లతో మంచినీరు నింపి మూగజీవాల దాహార్తి తీర్చారు. ఇప్పటికే పంచాయతీలోని గ్రామాల్లో ఎక్కడా మంచినీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పైపులైన్లు ఏర్పాటు చేసి మంచినీటి సమస్యలు పరిష్కరిస్తున్నారు. మూగ జీవాల దాహార్తిని తీర్చడంతో గొర్రెల, పశువుల యజమానులు సర్పంచ్ పనితీరు పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

చిన్నమండెం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :



రాయచోటి-మదనపల్లె ప్రధాన రహదారి చిన్నమండెం మండల పరిధిలోని జల్లావాండ్లపల్లె సమీపంలో శుక్రవారం గుర్తు తెలియని వాహనం ఢీకొని సుంకర నారాయణ (55) అక్కడిక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వివరాలలోకి వెళితే జల్లావాండ్లపల్లెకు చెందిన నారాయణ ఆవులకు గడ్డి కోసేందుకు రోడ్డు మీదుకురాగా గుర్తు తెలియని వాహనం ఢీకొందన్నారు. ఈ ప్రమాదంలో నారాయణ అక్కడిక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, కుమార్తె ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## గ్రామస్థాయి సమస్యలు పరిష్కరించాలి




చక్రాయపేట, సెప్టెంబర్ 20 ,ప్రభాతవార్త:
చక్రాయపేట మండలం జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. నేరుసుపల్లె గ్రామ పంచాయతీ లోని మూలపల్లి,గడ్డంవారిపల్లి,ఎర్రగుడి కల్లూరు పల్లి గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు ఉన్నాయని పాపాఘ్ని నదిలో విద్యుత్ మోటార్లు కాలిపోవడం పట్టించుకోకపోవడం వల్ల త్రాగునీటి కొరత తలెత్తిందని ఆయా గ్రామాల సర్పంచులు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే ప్రతి గ్రామానికి త్రాగునీటి సమస్య గుర్తు లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్సీ సూచించారు. అంగన్వాడి కేంద్రాలకు సంబంధించి వేంపల్లి ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీలత మాట్లాడుతూ నాలుగు గ్రామాల్లో పర్మినెంట్ భవనాలు లేవని మంజూరు చేయాల్సిందిగా కోరారు. ఎర్రగుడి, కల్లూరుపల్లి గ్రామాల్లో సోలార్ పేరుతో రైతుల భూములు లాక్కున్నారని పట్టా భూములు కూడా లాక్కోవడంతో క్రాప్ లోన్ తీసుకున్న రైతులు చేసుకోవడానికి తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని సమస్యను పరిష్కరించాలని జెడ్పిటిసి శివప్రసాద్ రెడ్డి ఎమ్మెల్సీకి విన్నవించారు. చక్రాయపేట తాసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లి రైతులు భూములు తిరిగి అప్పగించే ప్రయత్నం చేస్తానని తెలిపారు. చక్రాయపేట మండలం అత్యంత వెనుకబడిన మండలం కాబట్టి కరువు మండలంగా ప్రకటించాలని జెడ్పీటీసీ కోరగా పై అధికారుల దృష్టికి తీసుకు వెళతాను అని ఎమ్మెల్సీ హిమీ ఇచ్చారు.అనంతరం కూటమి ప్రభుత్వం వంద రోజులలో భాగంగా చేసిన మంచిని ప్రజలలోకి తీసుకువెళ్లాలని ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలు ఆవిష్కరించి గ్రామాల్లో ప్రతి ఒక్క ఇంటి వద్దకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు వివరించాలని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సోమశేఖర్, తాసిల్దార్ విజయ కుమారి, జడ్పిటిసి శివప్రసాద్ రెడ్డి ఎంపిపి మాధవి బాలకృష్ణ,సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య సర్పంచులు, ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు కిటికీలకు మెస్ ఏర్పాటు

మైదుకూరు,సెప్టెంబర్ 20,ప్రభాతవార్త:



ప్రొద్దటూరు రోడ్ లోని ఎస్సీ హాస్టల్‌ని సందర్శించినప్పుడు అక్కడ విద్యార్థినులు దోమల కారణంగా ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలియపరచగా హాస్టల్‌లోని 21 కిటికీలకు మైదుకూరు పట్టణ తెలుగుదేశం నాయకులు యాపారాల చిన్న. బురుగోళ్ల చిన్న అంకలుగారి బుజ్జి, ఎస్సీ హాస్టల్‌కి వెళ్లి వర్కర్లతో కిటికీలకు మెస్ ఏర్పాటు చేసి దోమలను నివారించడంతో విద్యార్థులు ఆరోగ్య సమస్యల నుండి కాపాడినట్లు విద్యార్థులు ధన్యవాదాలు తెలియజేశారు.

## సరైన పౌష్టికాహారం తీసుకోవాలి

మైదుకూరు,సెప్టెంబర్ 20,ప్రభాతవార్త:



సెప్టెంబర్ నెలలో జరిగే పౌష్టికాహార మహోత్సవం సందర్భంగా మైదుకూరు మండలంలోని జీవి సత్రం సెక్టార్ గంగాయపల్లె గ్రామంలో అంగన్వాడి కేంద్రం నందు శ్రీదేవి సిడిపిఓ, గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికలు సరైన పౌష్టికాహారము తీసుకోవడంతో రక్తహీనతను నిర్మూలించవచ్చని తెలియజేశారు. అంగన్వాడి కేంద్రాలలో 0.5 సం పిల్లలకు ప్రతి నెల ఎత్తు బరువులను కొలుస్తారు. బరువు తక్కువ పిల్లలకు కేంద్రాలలో ఇచ్చే గుడ్డు, పాలు ద్వారా ఎత్తు బరువు పెరిగే అవకాశమున్నది. తల్లిదండ్రులు కూడా తగిన పోషకాహారము ఇస్తే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలియజేసినారు.బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని మహిళా సంరక్షణ కార్యదర్శి సి.సుజాత తెలియజేశారు.ఆరోగ్యము గురించి తీసుకోవాల్సిన పోషకాహారము గురించి ఎలిమెంటరీ స్కూల్ ఉపాధ్యాయుడు కె.రామచంద్ర వివరించారు ప్రీ స్కూల్ విద్య గురించి సూపర్వైజర్ ఏ.వరలక్ష్మి తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ ఆశా వర్కర్స్ గ్రామస్తులు లబ్దిదారులు పాల్గొన్నారు.

## ఫ్రై డే, డ్రై డే కార్యక్రమం

ముద్దనూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:



ముద్దనూరు బాలికల జిల్లా పరిషత్ హైస్కూల్ నందు శుక్రవారం నాడు జరిగిన డ్రై డే, ఫ్రై డే కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి లక్ష్మయ్య పాల్గొన్నారు. ఈ సంధర్భంగా విధ్యార్థులకు దోమ గుడ్డు, లార్వా పై అవగాహణ శిబిరం ఏర్పాటుచేశారు. హై స్కూల్ నందు తొట్లు, తీసిపారవేసిన సైకిల్ టైర్లు, ట్రాక్టర్ టైర్లు, ఫ్రిజ్, వీధి రోళ్లలో నీరు నిల్వ ఉన్న ఎడల ఆడ ఏనాఫిలిష్ దోమ గుడ్లు పెట్టడం వలన దోమలార్వాగా మారి, దోమగా మారి కుట్టడం వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా జబ్బులు వస్తాయని విద్యార్థులకు తెలిపారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు శుభ్రం చేసుకోవడం, ప్రతి శుక్రవారం ఫ్రై డే, డ్రై డే పాటించడం వలన దోమలు గుడ్లు పెట్టకుండా చూడవచ్చని తెలిపారు.దోమ కుట్టకుండా దోమతెరలు వాడాలన్నారు. అదేవిధంగా ఫ్రై డే డ్రై డే కార్యక్రమం రాజగురువాయ పల్లి గ్రామంలో ఆశా కార్యకర్త వరలక్ష్మి ఆధ్వర్యంలో డ్రైనేజెస్‌లో అబేట్ ద్రావణం పిచికారి చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాస రెడ్డి పాల్గొని దోమ గ్రుడ్లు, లార్వాను నిర్మూలించి,దోమ పుట్టకుండా దోమ కుట్టకుండా, మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాధుల నుండి ఎలా కాపాడుకోవాలి అనే విశయాలను ప్రజలకు ఆరోగ్య విద్యద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ఓబులేసు, సీహెచ్ఓ వాణి, ఆశా కార్యకర్త వరలక్ష్మి, ఏఎన్ఎం ఇందిరమ్మ, ఆశా కార్యకర్తలు సంధ్య, నీలవేణి, జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్ హెడ్ మాష్టర్ ఆవుల శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నీట్ లో విజయం సాధించిన సామాన్య విద్యార్థిని

ముద్దనూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:



ముద్దనూరు పట్టణానికి చెందిన చౌకదుకాణం డీలర్ వెంకట సుబ్బరాయుడు, సుజాత దంపతుల కుమార్తె మేఘన ప్రభుత్వం నిర్వహించిన నీట్ పరీక్షలలో 607మార్కులు సాధించి ఎంబిబిఎస్ మెడికల్ సీటు తిరుపతిలోని ప్రభుత్వ పద్మావతి యూనివర్సిటి లో సీటు సాధించింది. మధ్య తరగతి కుటుంబంలో జన్మించి అత్యున్నతమైన ఎంబిబిఎస్ సీటు సాధించినందుకు తండ్రి జివిఎస్ నాయుడు మాట్లాడుతూ ఎంబిబిఎస్ సీటు సాధించేందుకు ఎంతో తీవ్రంగా కష్టపడినట్లు తెలిపారు. తమ కూతురు ఇతంటి విజయం సాధించినందుకు తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## స్వచ్ఛత హి సేవ కార్యక్రమం

యర్రగుంట్ల, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:
యర్రగుంట్ల పట్టణంలోని ప్రకాష్ నగర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారి శివప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయలక్ష్మి అధ్యక్షత నిర్వహించారు. విధ్యార్థులకు స్వచ్ఛత హి సేవ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, మనం పరిశుభ్రంగా ఉంటూ మన పరిసరాలను కూడ పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహ ఉపాధ్యాయురాలు రమాదేవి, ఎస్ఎంసి చైర్‌పర్సన్ నాగవేణి, వైస్ చైర్‌పర్సన్ సుకన్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు సుబ్బిరెడ్డి పాల్గొన్నారు.

